# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

నిజం న్యూస్ ఛానల్లో వార్త చేయడానికి రిపోర్టర్లు కావలెను. 9848581888

Nijam News — Voice of Truth

సూర్యాపేట | ఆదివారం | 06-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 39 | పేజీలు: 4 | వెల: రూ.1/-









**బొజ్జ సాయి రెడ్డి** విజయ డైరీ చైర్మెన్, మాడ్గుల గ్రా॥ కొల్కులపల్లి


## బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ



**- రాజాసింగ్ అంకితభావం, కష్టపడే తత్వం కలిగిన నాయకుడన్న బండి సంజయ్**

**- అంతర్గత విషయాలపై మీడియా ముందుకు రావొద్దని సూచన**

**- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం వ్యవహారానికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, వ్యక్తిగత ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. తన సిఫార్సులను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం ఎల్లప్పుడూ ఆమోదించలేదని ఆయన తెలిపారు.అదే సమయంలో ఆయన రాజాసింగ్‌పై ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీకి రాజాసింగ్ అంకితభావంతో, కష్టపడి పనిచేసే నాయకుడని అన్నారు. అయితే పార్టీ అంతర్గత విషయాలపై మీడియా ముందుకు రావొద్దని, పార్టీలోనే చర్చించుకోవాలని సూచించారు. పార్టీలోని చిన్న చిన్న అంతరాలను బయటకు తీసుకువచ్చి పెద్దగా చేయకూడదని అన్నారు. అలాంటి చర్యలు పార్టీకి నష్టం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.





**బట్టు కిషన్ రెడ్డి,** మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు


## మళ్లీ ఓడిన చెన్నై...

**- సొంతగడ్డపై ఛేజింగ్ చేయలేకపోయిన చెన్నై సూపర్ కింగ్స్**

**- 184 పరుగుల టార్గెట్... 5 వికెట్లకు 158 పరుగులు చేసిన చెన్నై**

**- విజయ్ శంకర్, ధోనీ క్రీజులో ఉన్నా కనిపించిన ఫలితం**



ఐపీఎల్ చరిత్రలోనే దిగ్గజ జట్టుగా పేరొందిన చెన్నై సూపర్ కింగ్స్ కు ఈ సీజన్ కలిసిరావడం లేదు. ఇవాళ ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో 25 పరుగుల తేడాతో ఓడిపోయింది. అది కూడా సొంతగడ్డపైనే. 184 ఎ ం ు గ ు ల విజయలక్ష్యాన్ని ఛేదించడంలో సీఎస్కే విఫలమైంది. 20 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.విజయ్ శంకర్ 54 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఎంఎస్ ధోనీ 26 బంతుల్లో 30 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు. పెరిగిపోతున్న రన్ రేట్ ను అందుకోవడంలో విజయ్ శంకర్, ధోనీ విఫలమయ్యారు. వీరిద్దరూ క్రీజులోనే ఉన్నప్పటికీ... భారీ షాట్లు కొట్టలేక చెన్నై అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేశారు. చెన్నై ఇన్నింగ్స్ చూస్తే... ఓపెనర్లు రచిన్ రవీంద్ర 3, డెవాన్ కాన్వే 13, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 5 పరుగులు చేసి అవుటయ్యారు. శివమ్ దూబే (18), రవీంద్ర జడేజా (2) స్థాయికి తగ్గట్టు ఆడలేకపోయారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ 2, మిచెల్ స్టార్క్ 1, మహేశ్ కుమార్ 1, కుల్దీప్ యాదవ్ 1 వికెట్ తీశారు. అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు చేసింది.





**సూదిని శ్రీనివాస్ రెడ్డి,** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రా॥ ఇర్విన్


## నేడే సీతారామ కల్యాణం



భద్రాచల పుణ్య క్షేత్రంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మిథిలా స్టేడియంలోని శిల్పకళాశోభితమైన కల్యాణమండపంలో ఉదయం 10.30 గంటలకు తిరుకల్యాణ మహోత్సవం ప్రారంభమవుతుంది.
భద్రాచల పుణ్య క్షేత్రంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మిథిలా స్టేడియంలోని శిల్పకళాశోభితమైన కల్యాణమండపంలో ఉదయం 10.30 గంటలకు తిరుకల్యాణ మహోత్సవం ప్రారంభమవుతుంది.
మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో కల్యాణం జరుగుతుంది. ఉత్సవాలకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 1,800 మందికి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేసింది. దేవస్థానం భక్తుల కోసం 2 లక్షల లడ్డూలను, 200 క్వింటాళ్ల తలంబ్రాలను పంపిణీకి సిద్ధం చేసింది. ఆర్టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలో భద్రాచలానికి 197 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. సోమవారం నిర్వహించే పట్టాభిషేక మహోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచ్చేయనున్నారు.

నిజం న్యూస్ ఛానల్లో
వార్త చేయడానికి
రిపోర్టర్లు కావలెను.
9848581888
News
Voice of Truth

# నిజం చెపుతాం

Nijam Cheputham
తెలుగు దినపత్రిక



సూర్యాపేట | ఆదివారం | 06-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 39 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## అంతర్గత విషయాలపై మీడియా ముందుకు రావొద్దు

- కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు.. స్పందించిన బండి సంజయ్
- రాజాసింగ్ అంకితభావం, కష్టపడే తత్వం కలిగిన నాయకుడన్న బండి సంజయ్
- అంతర్గత విషయాలపై మీడియా ముందుకు రావొద్దని సూచన

హైదరాబాద్,ఏప్రిల్5,(నిజం చెపుతాం) బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం వ్యవహారానికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, వ్యక్తిగత ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. తన సిఫార్సులను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం ఎల్లప్పుడూ ఆమోదించలేదని ఆయన తెలిపారు.అదే సమయంలో ఆయన రాజాసింగ్‌పై ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీకి రాజాసింగ్ అంకితభావంతో, కష్టపడి పనిచేసే నాయకుడని అన్నారు. అయితే పార్టీ అంతర్గత విషయాలపై మీడియా ముందుకు రావొద్దని, పార్టీలోనే చర్చించుకోవాలని సూచించారు. పార్టీలోని చిన్న చిన్న అంతరాలను బయటకు తీసుకువచ్చి పెద్దగా చేయకూడదని అన్నారు. అలాంటి చర్యలు పార్టీకి నష్టం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను త్వరగా పూర్తి చేయాలి

**- నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం**

- ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది డిసెంబర్ లోపు పూర్తి చేయాలన్న మంత్రి
- డిసెంబర్ నాటికి 50 టీఎంసీలు నిల్వ చేస్తామని వెల్లడి
- నార్లాపూర్, ఏదుల జలాశయాల మధ్య ఉన్న రెండో ప్యాకేజీ పనులను వేగంగా పూర్తి చేస్తాం
- కాలువల నిర్మాణ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశం
- సబ్ స్టేషన్ల పనుల నిమిత్తం ట్రాన్స్‌కోకు రూ. 262 కోట్లు విడుదల



హైదరాబాద్,ఏప్రిల్5,(నిజం చెపుతాం) పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సత్వరం పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశను ఈ సంవత్సరం డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నార్లాపూర్, ఏదుల జలాశయాల మధ్య ఉన్న రెండో ప్యాకేజీ పనులను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. కాలువల నిర్మాణ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. జలాశయాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. డిసెంబర్ నాటికి పనులన్నీ పూర్తి చేసి 50 టీఎంసీల నీటిని నిల్వ చేస్తామని ఆయన పేర్కొన్నారు.సబ్ స్టేషన్ల పనుల నిమిత్తం ట్రాన్స్‌కోకు రూ. 262 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జులై నెలలో పంపుల డ్రై రన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూరాల ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.



## జమిలిపై కొన్ని పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయి

- వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి అమలు చేసే ఆలోచన లేదని స్పష్టీకరణ
- జమిలి నిర్వహిస్తే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్న కేంద్ర మంత్రి
- జమిలి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం పెరుగుదల ఉంటుంది
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఏప్రిల్5,(నిజం చెపుతాం) పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం వృద్ధి కనిపిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారంపై ఆమె స్పందించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని స్పష్టం చేశారు.2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ మొత్తం ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు.పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 4.5 లక్షల కోట్లు అందుతాయని అన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోయిన 86 మంది మావోయిస్టులు

- మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో లొంగుబాటు
- లొంగిపోయిన వారికి రూ. 25 వేల చెక్కు అందజేత
- ఇటీవల కాలంలో 203 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ప్రభుత్వ సహాయం అందుకోవాలని ఐజీ పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ప్రయత్నాలు ఫలించాయి. మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ చేయూత' ఫలితాలను ఇస్తోంది. ఈ ఆపరేషన్ నేపథ్యంలో, ఏకంగా 86 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు

వీరిలో బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన మావోయిస్టులు కూడా ఉన్నారు.లొంగిపోయిన వారిలో 20 మంది మహిళా మావోయిస్టులు, 66 మంది పురుషులు ఉన్నారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, తాజాగా 86 మంది లొంగిపోయారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహకంగా 25 వేల రూపాయల చెక్కును ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మావోయిస్టులు అజ్ఞాత జీవితాన్ని విడిచిపెట్టి, సాధారణ జీవితంలోకి రావాలని కోరారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఇతర పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై ఇటీవల కాలంలో పోలీసులు ప్రత్యేక



నిఘా పెట్టారు. అంతేకాకుండా, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టుల కార్యకలాపాలు అడ్డుగా ఉన్నాయని గుర్తించి, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా గత నాలుగు నెలల్లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు.



## టీటీడీ చైర్మన్ కు బండి సంజయ్ లేఖ

- కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి 2023లో అనుమతి లభించిందన్న సంజయ్
- 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని వెల్లడి
- ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విన్నపం

టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోని అనేక దేశాలయాను టీటీడీ ఆదుకోవడం గొప్ప విషయమని లేఖలో ఆయన ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా ధర్మ ప్రచారం చేయడంతో పాటు, హిందూ దేవాలయాల నిర్మాణానికి టీటీడీ ఎంతో కృషి చేస్తోందని కితాబునిచ్చారు. 2023లో కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మే 31న 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని బండి సంజయ్ తెలిపారు.

## పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

- డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు
- పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారన్న మంత్రి
- పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి
- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటామన్న మంత్రి

**మంత్రి శ్రీధర్ బాబు**



వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలు చేస్తుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం (జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన "ఇండియా-లాటిన్ అమెరికా, కరేబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకొని ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకువచ్చామన్నారు.

## ఆయుధాలు వీడండి...

- బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా
- 2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా
- ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి..



**మావోయిస్టులకు అమిత్ షా పిలుపు**

మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఆయన ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు ఆపలేరని అన్నారు. 2026 మార్చి నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయని ఆయన అన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు మనలో భాగమేనని, ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం ఉండదని అన్నారు. ఆయుధాలను చేతబూని స్థానికుల, గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు.

# రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి



## ఎంఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వలిగొండ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)మండలంలోని టేకులసోమారం గ్రామంలో ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఎదుల్లగూడెం గ్రామానికి మూసి బీమలింగం వద్ద లిఫ్టును పరిశీలించారు. అలాగే టేకులసోమారం గ్రామంలో ఎండిపోయిన వరి పంటను పరిశీలించి మాట్లాడుతూ తక్షణమే రైతులకు నష్టపరిహారం కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**- భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ బోదాసు రాజు**





డిండి ఏప్రిల్05, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు వంవానీయ్ంంనికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్త,రాజకీయ వేత్త.అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ను స్థాపించడంలో కీలక పాత్ర.కుల వివక్షకు,సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు.సంక్షేమం సమానత్వ సమాజం కోసం చేసిన కృషికి నిదర్శనగా వారి పుట్టినరోజుని సమతా దివాస్ గా జరుపుకుంటాం. వలసవాదం, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు.33 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధానిగా,ఉత్తమ పార్లమెంటేరియన్ గా అరుదైన గౌరవం జగ్జీవన్ రామ్ సొంతం.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన దళిత ఐకాన్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పిస్తూ....ఆ మహనీయుని బాటలో నడవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లె శైలేష్. ఏ.టీ కృష్ణ. బాద మోని శ్రీనివాస్ గౌడ్.ఏం ఏ కలీం. గడ్డమీద సాయి. పోలం లక్ష్మణ్. సాలయ్య. ప్రవీణ్ రెడ్డి.చింటూ అనీష్.ప్రవీణ్. మల్లేష్.శివ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత వీరేశం కు సన్మానం



ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన పసుపునురి వీరేశం సమాజ సేవలను గుర్తించి సర్వేజనా సుఖినోభవంతు జాతీయ సమస్త సేవ రత్న మరియు ఉగాది పురస్కారం అవార్డు అందించిన సందర్భంగా వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో వీరేశం కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఆలేరు వాసవి పరపతి సంఘము అధ్యక్షులు సముద్రాల (ఐడియా) శ్రీనివాస్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం,ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చొలేటి ప్రకాష్,గంప కృష్ణ,గందే అంజయ్య,ఆర్య వైశ్య సంఘం పట్టణ నాయకులు సముద్రాల రవి,అయిత వెంకటేష్,కస్తూరి వెంకటేష్,తోట ప్రశాంత్,బెలదే కాశీ,బిల్దే సంతోష్,సముద్రాల శీను,మురారి శెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**- మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి వేడుకలు**

**-వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య**

**- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ**

**- మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం**

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



మోటకొండూరు: ఏప్రిల్ 05(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య,ఈ కార్యక్రమ జిల్లా ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి పాల్గొని

ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి, మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్,చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ముందుగా ప్రతిజ్ఞ ఆ తర్వాత మోట కొండూరు మండలంలో నుతనంగా ఎన్నికైన గ్రామ శాఖలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా,అంబేద్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మహాత్మా గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం రెండు వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున, ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని,మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని,ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు,ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని,ప్రతి ఒక్క కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని,ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్య పరుస్తూ.. వారిని ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా



పండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రజా ప్రభుత్వంలో నిర్మించి తీరుతామని అన్నారు. మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**-సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక**

వలిగొండ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)భారతదేశ మాజీ ఉప ప్రధాని సామాజిక ఉద్యమాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల నాయకులు పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంతో పాటు పొద్దుటూరు, వేములకొండ గ్రామాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధానిగా, వివిధ శాఖల మంత్రిగా పనిచేశారని వారు నిర్వహించిన మంత్రి పదవులలో నిమ్నవర్గాలకు అట్టడుగు వర్గాల పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా అనేక పథకాలను రూపొందించి అమలు చేశారని భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ రాజ్యాంగ ఫలాలను దేశంలో అమలయ్యే విధంగా 45 సంవత్సరాల పాటు కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవాన్ని సాధించడంలో వారి కృషి మరువలేనిదని రైల్వే మంత్రిగా అనేకమంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా గ్రామీణ ప్రాంతాల వరకు రైల్వే లను అందుబాటులోకి తీసుకొచ్చిన అగ్రగన్యుడని ఆయన జీవించిన 67 సంవత్సరాల కాలంలో 45 సంవత్సరాలు పార్లమెంటులో ప్రాతినిధ్యం కలిగి చరిత్రలో నిలిచిపోయారని ఆశయ మార్గంలో అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల నాయకులు సిర్పంగి స్వామి, దుబ్బ దానయ్య, సాయిని యాదగిరి, సంగిశెట్టి క్రిస్టఫర్, శీలం స్వామి, రాపోలు పవన్ కుమార్, బట్టు ఎల్లయ్య, పల్లెర్ల రామచందర్, కూచిమల్ల నగేష్, సలిగంజి బిక్షపతి, జోగు అంజయ్య, నానచర్ల రమేష్, కొండూరు సత్తయ్య, పోలేపాక మత్స్యగిరి, సుద్దాల



సాయికుమార్, సలబద్రి మహేందర్, కాడిగళ్ళ లింగయ్య, పల్లెర్ల మధు, భాస్కర్, పోలేపాక చెమ్మయ్య, బోడ బాలయ్య, కాడిగళ్ల రాకేష్, వల్లమల్ల మచ్చగిరి, జక్కల మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నిర్వహిస్తున్న దరఖాస్తుల సేకరణకి ప్రజల నుండి వస్తున్న స్పందనతో మింగుడు పడని కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారు

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్5, (నిజం చెబుతాం):తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో ఇచ్చిన ఆరు గ్యారంటీలు నెరవేర్చకపోవడంతో సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని లచ్చమ్మ గూడెం,వాచ్య తండ,పల్లగట్టు తండాలలో ఆయా గ్రామాల భూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో దరఖాస్తుల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,పాల్గొని మాట్లాడుతూ బిజెపి తీసుకున్నటువంటి దరఖాస్తుల సేకరణ కార్యక్రమానికి ప్రజల వైపు నుండి అనూహ్య స్పందన వస్తుండటంతో జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు భారతీయ జనతా పార్టీ మీద నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అసత్య ఆరోపణలకు భారతీయ జనతా పార్టీ వెనుకడుగు వేయబోదని దరఖాస్తుల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు జక్కలి ఈశ్వర్ యాదవ్,వాంకుడోత్ హాథిరాం నాయక్,కేలోత్ సంపత్ నాయక్,సాగర్ల లింగయ్య,జక్కర్తి బిక్షం,ఆత్కూరి రాములు,భాస్కర్ నాయక్,సురపల్లి శివాజీ,సంతోష్ నాయక్,చిన్న నాయక్,రాజ్ కుమార్ నాయక్,తరునోజు నవీన్ చరి,ప్రజలు పాల్గొన్నారు.







# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక..

**- ఎమ్మెల్యే వేముల వీరేశం**

నకిరేకల్ ఏప్రిల్ 5 ( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం కు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ ... కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం,



హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ' గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు...

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 05(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు భువనగిరి పట్టణ హౌసింగ్ బోర్డ్ కాలనీలో రేషన్ షాప్ నెంబర్ 10 వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ఈసందర్భంగా మాట్లాడుతూ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి అన్నారు రాష్ట్రంలో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈ బీసీ వర్గాల ప్రజలు సన్న బియ్యంతో తినాలని రాష్ట్ర ప్రభుత్వానికి పదివేల కోట్లు భారమైన పేదల ప్రజల కోసం ఈసన్న బియ్యం పథకాన్ని తీసుకురావడం హర్షనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 6 గ్యారంటీలలో భాగంగా ఒక్కొక్కటి నెరవేర్చుతూ ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా తెలుపు రేషన్ కార్డులు ఉన్నటువంటి పేద ప్రజలకు సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పంపిణీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేద ప్రజలకు అండగా నిలబడుతున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉన్నదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్ల ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా వారికి చేయుట నిచ్చే కార్యక్రమం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేయనటువంటి ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో చాలామంది నిరుద్యోగులకు నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగ భర్తీలను నింపినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నిదని సంక్షేమ హాస్టల్లో బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు గత పది సంవత్సరాలలో అనేక ఇబ్బందులకు గురవుతూ సగం కడుపు మార్చుకొని ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గ సభ్యులచే ఒప్పించి సంక్షేమ హాస్టల్లో పౌష్టిక ఆహారంతో పాటు మటన్ చికెన్ అదేవిధంగా ప్రతిరోజు ఎక్స్ మరియు పండ్లను పంపిణీ చేస్తూ...విద్యార్థులను ఆరోగ్యంగా చూసుకునే బాధ్యత తీసుకున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కూడా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాల కోసం కోట్లాది రూపాయలను బడ్జెట్లో ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలందరూ కూడా గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రాములు, పడిగల ప్రదీప్ బెండే లాల్ రాజ్ మాజీ కోఆప్షన్ సభ్యులు రాచమల్ల రమేష్ పదో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమానతుల్ల బింగి నరేష్ శీలం కాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బట్టు సందీప్ సాల్వేరు ఉపేందర్ మాటూరి బాలేశ్వర్ జిట్టా యాదిరెడ్డి ఆడెపు శివ రాసాల సాయికుమార్ బొంతల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**- భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం**



డిండి ఏప్రిల్05, నిజంచెపుతాం.డిండి మండల కేంద్రములో మండల ప్రజా పరిషత్ కార్యాలయములో నేడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనముగా నివాళులు అర్పించారు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పొలం సురేష్, శివాజీ, అజయ్, రామస్వామి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ తో సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు







ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్ ఆధ్వర్యంలో పార్టీనాయకులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి యాదగిరి, ఏంఎస్.విజయ్ కుమార్,ఎండి.జైనుద్దీన్,ముదిగొండ శ్రీకాంత్,వల్లెపు ఉప్పలయ్య,జూకంటి సంపత్,మల్లెల శ్రీకాంత్,కాసుల భాస్కర్,మన్యం సంతోష్,ఆలేటి పాండు,అంగడి ఆంజనేయులు,ఎండి.జావిద్,ఎండి రఫీ, మోర్తాల మోహన్ రెడ్డి,సిద్ధులు,మెరుగు శ్రీధర్,వట్టిపల్లి శ్రీను,చింతకింది రేణుక తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదవాడి ప్రతి ఇంట సన్న బియ్యం పథకం ప్రజా పాలనకు నిదర్శనం

**- కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల చైర్మన్ గణం అంజయ్య**

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్5,(నిజం చెపుతా%శీ%):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గం అంతా అమలవుతుందని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండలం ఓబీసీ చైర్మన్ గణ%శీ% అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజాపాలనకు నిదర్శనమని తెలిపారు.పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేశారు.ప్రజలందరి కోరికలకు అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు.గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రజాపాలన చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలోపార్టీకార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# చత్తీస్ ఘడ్ లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి

**- ఆపరేషన్ కగారును నిలిపివేయాలి.**
**- ఐ.ఎఫ్.టి.యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్**





ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)ఆపరేషన్ కగారు పేరిట మధ్య భారతంలో ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా అత్యాకాండము తెగబడుతున్నాయని,చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నారని,ఈ హత్యాకాండను,ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు మేధావులు ఆలోచన పరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వై.ఎస్.ఎన్ గార్డెన్లో చత్తీస్గడ్ లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీ పీ ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ అడవినీ,అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై క్రూర మారణ కాండను కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ప్రయోగిస్తుందని ఆరోపించారు.కార్పొరేట్ సంస్థల నుండి అడవులను ఆ అడవులలోని అపారమైన సహజ సంపదలను,ఖనిజ నిక్షేపాలను,వనరులను పరిరక్షించడం కోసమే ఆదివాసి,గిరిజన,అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు పోరాడుతున్నారని,ఆ పోరాటానికి సిపిఐ మావోయిస్టు లాంటి అనేక కమ్యూనిస్టు విప్లవ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని,దీన్ని జీర్ణించుకోలేని మోడీ బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా ఈ పోరాటాలను ప్రధానంగా అడవిపై జీవిస్తున్న ఆదివాసీలను అడవుల నుండి నిర్దాక్షిణ్యంగా గెంటి వేయడం కోసం ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధాన్ని ప్రజలపై ప్రయోగించిందని,దీని ఫలితంగా వందలాది మంది ఆదివాసి సామాన్యులు హతమవుతున్నారని ఇది దేశ ప్రజలపై సాగిస్తున్న దారుణమైన మారణకాండగా అభివర్ణించారు.నక్సల్స్ రహిత భారతదేశాన్ని నెలకొల్పుతామని నరేంద్ర మోడీ అమిత్ షా లు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ బడా కార్పొరేటర్ లైన అంబానీ,ఆధాని లాంటి సంపన్న వర్గాలకు ఊడిగం చేయడం కోసం దేశ సంపదను,కోట్లాది రూపాయల అటవీ ఖనిజ సంపదను దోచిపెట్టడానికి రెడ్ కార్పెట్ పరిచి దేశద్రోహానికి,ప్రజా ద్రోహానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు.అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ రాజ్యాంగానికి,చట్టానికి లోబడి పాలనను కొనసాగిస్తామని ప్రమాణాలు చేసిన భారత పాలకవర్గాలు దానికి భిన్నంగా అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని,చట్టాలను తుంగలో తొక్కి అమాయకులైనటువంటి ఆదివాసీల హక్కులను,స్వేచ్ఛను హరించి వేస్తూ అడవి సంపదను యదేచ్ఛగా దోచుకుని,దోచిపెట్టడమే ఏకైక లక్ష్యంగా ఎంచుకున్నటువంటి ఈ బడా పాలకవర్గాలు దేశానికి,దేశ ప్రజలకు తీరని అన్యాయాన్ని తలపెడుతున్నాయని,దీన్ని వ్యతిరేకించిన కమ్యూనిస్టులను,ప్రజాస్వామిక వాదులను, మేధావులను నిర్దాక్షిణ్యంగా అణిచివేయడానికి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి ప్రాణాలతో ఉన్న ఆదివాసీ బిడ్డలను,మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపుతున్నారని అందులో భాగంగానే ఆపరేషన్ కగారు అనే ఆయుధాన్ని ప్రయోగించి ఈ దేశ మూలవాసులైనటువంటి ఆదివాసీలను హతం చేస్తున్నారని,మోడీ అమిత్ షా ప్రజాస్వామిక దుర్మార్గపు విధానాలను వ్యతిరేకిస్తూ దేశ ప్రజలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం,సిపిఐ (ఎం.ఎల్),ప్రజా సంఘాలు,తెలంగాణ ప్రజా ఫ్రంట్,రిటైర్డ్ ఉపాధ్యాయులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు,విద్యార్థి యువకులు,మహిళలు,రైతు కూలీ సంఘాలకు చెందిన నాయకులు మంగ నరసింహులు,చెక్క వెంకటేష్,కళ్లెపు అడవయ్య,బేజాడి కుమార్,కడకంచి కిష్టయ్య,పూల నాగయ్య,ఎం.డీ.కురుషీద్ పాష,ఆర్.సీత,బైరి విశ్వనాథం,చింతకింది వెంకటేష్,పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,మామిడాల సోమయ్య,మామిడాల బాల మల్లేష్,కాశపాక మహేష్, చిన్నయ్య,గంగ దారి శ్రావణ్ కుమార్,పోతుగంటి సంపత్, మోరిగాడి చంద్రశేఖర్,దాసి శంకర్,ఇక్కిరి శ్రీనివాస్,బోలగాని సత్యనారాయణ,కళ్లెం కృష్ణ,మారుజోడు సిద్దేశ్వర్,మంచన మల్లేష్,సిరిగిరి స్వామి,ఉపేందర్,కూళ్ళ సిద్దులు,ఎం.డీ.ఎగ్బాల్,గుండు మహేందర్,గుండు మధుసూదన్,తమ్మడి అంజయ్య,ఆర్.ఉదయ్,శికిలం కుమారస్వామి,సుంచు రాములు,కొంగరి సాయిరాం,పురుమ చంద్రయ్య,పంజాల మురళి,చిరబోయిన కొమరయ్య,వంగాల నర్సింహారెడ్డి,కొమ్మిడి గోపాల్ రెడ్డి,కుర్రి మార్కండేయ,తలారి వెంకటేష్,పురిమిండ్ల బాబు,ఓరుగంటి మైసయ్య,కుండే బీరు మల్లయ్య,బుడిగే లక్ష్మయ్య,నమిలే అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వనమా రాజు



ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు నూతన బార్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలో సీనియర్ న్యాయవాది జూకంటి రవీందర్ బలపరిచిన మిరియాల వనమా రాజు అధ్యక్షులుగా,తుంగ హరికృష్ణ ఉపాధ్యక్షులుగా,చాంద్ పాషా కార్యదర్శిగా,రావుల రవీందర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా,పారునది రవికుమార్ కోశాధికారిగా నూతన బార్ అసోసియేషన్ ఎన్నిక కావడం జరిగింది.ఇట్టి గెలుపునకు సహకరించిన ప్రతిఒక్కరికి నూతన అధ్యక్షులు వనం రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మొదలైన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు





సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్5,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజున ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ పుణ్యవహచనము,పంచాగవ్య ప్రాశన అంకురార్పణము,రక్షక బంధనం మాతృక వాస్తు క్షేత్రపాలక సర్వతోభద్ర మండల అదృష్ట దేవతారాధనలు నిర్వహించారు.ఉదయం 11:00 గంటలకు అగ్ని ప్రతిష్ట ఆహ్వాయితా దేవతావాహనములు,రుద్ర పంచసూక్త వాహనములు,మహానివేదన,మంగళహారతి,మంత్రపుష్పము,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగినవి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్ దంపతులు,మోగుదాల సత్తయ్య గౌడ్ దంపతులు,పూజా కార్యక్రమం నిర్వహించారు.పంతులు పగిడిమర్రి శ్రీనివాస శర్మ,దేవరకొండ హరికృష్ణ ఆచార్యులు కార్యక్రమాలనునిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు మందుగుల బాలకృష్ణ,వీరమల్ల ఓంకార్ గుప్తా,రాసాల యాదయ్య సాగర్,బొమ్మగోని రమేష్ గౌడ్,బాకారం నాగరాజ్ సాగర్,పాలకూర్ల సతీష్ గౌడ్,పాలకూర్ల యాదయ్య గౌడ్(సూర్య),చిరుపేరు బిక్షం,సూర రాజయ్య గుప్తా,గట్టు జగన్నాథం గుప్తా,పాశం కృష్ణ యాదవ్,గుండమ్మల మల్లేష్,ఎర్రోళ్ల వెంకటయ్య,గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వాలి

**- బైరపాక నాగరాజు మాదిగ**



ఆలేరు ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త దళితుల కోసం కొట్లాడిన మహనీయుడు అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో సేవ చేసినా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలోనీ వివిధ రకాల మంత్రి పదవులను పొందాడు.భారతదేశ తొలి ఉపప్రధానిగా బాధ్యతలు చేపట్టాడు.విద్యావేత్తగా మచ్చలేని నాయకుడిగా సుదీర్ఘకాలం భారతదేశానికి ఎన్నో రకాల సేవలు చేశారు.ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ కు భారతదేశానికి అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డును ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రత్నాకర్ మాదిగ,గొల్లూరి ప్రభాకర్ మాదిగ,సైదాపురం సురేష్ మాదిగ రాంచర్ల సిద్దులు మాదిగ,గ్యాదపాక మల్లేష్ మాదిగ,యువసేన నాయకులు ముద్దేపాక కృష్ణ మాదిగ,నల్ల తిరుమలేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులా..? కాంగ్రెస్ కార్యకర్తలా...?

వలిగొండ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) అధికారులు చేయవలసిన పనిని స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో కాంగ్రెస్ కార్యకర్తలు, ఎమ్మెల్యే అనుచరులు కొన్ని గ్రామాల్లో రేషన్ షాపుల వద్ద నిసిగ్గుగా రేషన్ పంపిణీ చేయడాన్ని బిజెపి మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్ శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఖండించారు. అన్ని రేషన్ షాప్ ల వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో అధికారులు తక్షణమే పెట్టించాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ పక్షాన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల చేత సన్న బియ్యం పంపిణీ చేయడాన్ని తీవ్రంగా ఖండిచారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, అక్కడ ఉండే స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేషన్ పంపిణీ చేయడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం పార్లమెంట్లో ఆమోదింపబడ్డ వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు పేద ముస్లింలకు ఎంతో ఉపయోగపడుతుందని, అనేకమంది భూ కబ్జా కోర్ల వద్ద ఉన్నటువంటి భూములు పరిరక్షించబడతాయని సుపరిపాలనకు నరేంద్ర మోడీ పాలన



పారదర్శకతకు ఈ వక్ఫ్ బోర్డ్ సవరణనే ఒక ఉదాహరణ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల ముఖ్య నాయకులు ఏల చంద్రశేఖర్, కొప్పుల యాద రెడ్డి, కందుల తానేష్, వంద నరసింహ, లోడ లింగస్వామి, మారోజు అనిల్ కుమార్, ఎలిమినేట్ వెంకటేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు

**- బీజేపీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 05(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రిన్స్ కార్నర్ వద్ద భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ మాట్లాడుతూ... దళితుల కోసం అణగారిన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు పార్లమెంటేరియన్ గా చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయినటు వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అలాంటి మహనీయుడిని ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నర్ల నరసింగ రావు,పడమటి జగన్మోహన్ రెడ్డి,జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,చందా మహేందర్ గుప్తా,ఆకవరం వై.జయంతి,దుర్గపత



లక్ష్మీనారాయణ,కోళ్ల బిక్షపతి,మేడి కోటేష్, జనగాం కవిత,నరసింహచారి ఉడుత భాస్కర్ రత్నపూర శ్రీశైలం,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,మంగు నరసింహారావు,కొల్లోజు సతీష్,కానుకుంట్ల రమేష్,నాగరాజు,తుమ్మల నాగేష్,ఎరుపుల శివ, పృథ్వి,రావుల సంతు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద కోచింగ్ సెంటర్ 5వ తరగతి గురుకులంలో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**- వివేకానంద కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్‌లి**

చౌటుప్పల్,ఏప్రిల్ 5 (నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను 5వ తరగతి గురుకులాల ప్రవేశం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వివేకానంద కోచింగ్ సెంటర్ లో చదువుతున్న 27 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష వ్రాయగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో మొదటి లిస్టులో 22 మంది విద్యార్థినీ విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించారు.ఈ సందర్భంగా శనివారం వివేకానంద కోచింగ్ సెంటర్ ద్వారా సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వారికి డిక్షనరీలు ఇచ్చి,వారిని ఘనంగా సన్మానించారు.కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనిమల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మా



వివేకానంద కోచింగ్ సెంటర్ లో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు గురుకులంలో సీట్లు పొందారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిద్ధార్థ,మానస,నిఖిత, అమీషా మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ఆదర్శవాది...

**- కలెక్టర్ షాన్ మోహన్...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 5: -డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం కాకినాడ ఇంద్రపాలెం లేడీస్ లయన్స్ క్లబ్ వద్ద జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ కలెక్టర్ షాన్ మోహన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ, పెద్దాపురం ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా అధికారులు, వివిధ ప్రజాసంఘాల నాయుకులు, ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల ఉన్నతికి బాబు జగ్జీవన్ ఎనలేని సేవలు అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. అందరూ కలిసికట్టుగా సమిష్టిగా ఉండాలని ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని సామరస్యంగా,



స్నేహాపూర్వకంగా పరిష్కరించుకోవాలి అని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు హౌ సింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడి జి శ్రీనివాసరావు, సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ ఎస్ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె సత్యవతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం లల్లి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి నాగార్జున, ఐసీడీఎస్ పీడీ కె విజయ కుమారి వివిధ శాఖల అధికారులు, ప్రజా, ఉద్యమ సంఘాల నాయుకులు, ఇతర ప్రజాప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, సాంఘిక సంక్షేమ శాఖ వసితి గృహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ చిరసరస్మరణీయం



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఏప్రియల్5 నిజం చెప్తా న్యూస్ బాబు జగజ్జీవన్ రావ్ సేవలు చిరస్మరణీయమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో నివాళు లర్పించారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి.అనపర్తి మండలం అనపర్తిలో స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, సమతావాది, తన పాలన దక్షతతో దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళు లర్పించి, కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఈ కార్యక్రమం అనపర్తి మండల కూటమి నాయకులు, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బాపట్ల (నిజం చెపుతాం)**ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ సెంటర్లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, దేశ ప్రజలకు బాబు జగజ్జీవన్ రామ్ గారి జయంతి శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. ఈ సందర్భంగా తాంద్ర మాట్లాడుతూ, దేశం గర్వించదగిన మహనీయుడు స్వర్గీయ బాబు జగజ్జీవన్ రామ్ అని, వారు దేశ ఉప ప్రధానిగా చేసిన సేవలు ఎనలేనివి అని తెలియ జేశారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనటమే కాకుండా ఉప ప్రధానిగా వారి సమయంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయుని త్యాగాలను ప్రతి భారతీయుడు గుర్తించుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. అంతటి గొప్ప మహనీయుని విగ్రహం బాపట్ల లో లేకపోవటం బాధాకరం అని, వీలైనంత త్వరగా ఆ మహనీయుని విగ్రహాన్ని పట్టణంలో ఏదైనా ఒక ప్రముఖ సెంటర్లో నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సైనికులతో పాటు బాపట్ల బహుజన సమాజ్ పార్టీ ప్రముఖ నాయకులు గుదే రాజారావు, ప్రజాసంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలి

**ు బిజెపి నాయకులు**

మచిలీపట్నం,ఏప్రిల్ 5,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.భారత దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని బిజెపి నాయకులు విమర్శించారు. పార్లమెంటు లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందటం పట్ల పట్టణంలో బిజెపి నాయకులు సంబరం చేసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కూనప రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన వక్ఫ్ బిల్లు ను పార్లమెంటు లో ప్రవేశపెట్టే సమయంలో దేశంలోని కొన్ని కుహనా లౌకిక తత్వం కలిగిన రాజకీయ పార్టీ నేతలు హడావుడి చేయటం సిగ్గుచేటని మండి పడ్డారు.కేవలం తమ రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం ఈ వక్ఫ్ బిల్లును అడ్డు కుంటానికి ప్రయత్నించారని ధ్వజమెత్తారు.ముఖ్యంగా కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల నాయకులు చేసిన హడావుడి చూస్తుంటే మైనార్టీ ఓట్లకోసం ఎంత కక్కుర్తి పడుతున్నారో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు.1995లో ఆనాటి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో వక్ఫ్ చట్టాన్ని తీసుకు వచ్చిందని,దేశానికి ద్రోహం చేసిందని దుయ్య బట్టారు.దేశ స్వాతంత్ర్యం నుంచి కూడా ఆపార్టీ విధానం అంతేనని ఆరోపించారు.ఓటుబ్యాంకు రాజకీయాలు చేయటంలో కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.కమ్యూనిస్టుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు అని,ప్రజలకు దూరమై చాలాకాలం అయ్యిందని గుర్తుచేశారు.జరిగిన పొరపాటును సవరించేందుకు



కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని ,అందులో భాగంగానే వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.దీని కారణంగా ముస్లిం సమాజంలోని అన్ని వర్గాల వారికి పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు.ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర మూర్తి, సూరిశెట్టి హరికృష్ణ,విన్నకోట సబ్బారావు,జి.ఎస్.ఎన్.మూర్తి,చలమల శెట్టి మల్లేశ్వర రావు,అమ్మాజ్జీ,వి.రాజశేఖర్,ప్రసాద్,సలారి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో "అధ్యక్షుడు -అడపా అశోక్ కుమార్,సెక్రెటరీ షేక్ దరియావలి కి యూనియన్ సభ్యులు ఘన సన్మానం...

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:05చిలకలూరిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు చేసినటువంటి అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉగాది పర్వదినం నాడు పలనాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్న ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, సెక్రెటరీ షేక్ దరియవలి కి స్థానిక కార్యాలయంలో ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు,సభ్యుల లోటు పాటు లను గమనించి ఎప్పటికప్పుడు సరిదిద్ది వారిని ముందుండి ప్రోత్సహించి,వారికి ఆపదలో నేనున్నానంటూ తన వంతు సహాయం అందిస్తూ జర్నలిస్టుగా, సామాజికవేత్తగా, ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పనిచేస్తూ ఆపదలో ఎవరైనా కనిపిస్తే సభ్యుల సహకారంతో ఆ ఆపదను నిర్మూలించడంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ఎన్ని ఆటుపోటులు ఉన్న వాటిని అధికమిస్తూ, సేవా కార్యక్రమాలలో తోటి సభ్యులందరినీ కలుపుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినా మా అధ్యక్షుడికి ఘనంగా సన్మానించుకోవటం మాకెంతో ఆనందం అని తెలిపారు. ఇలాంటి నాయకుడు దొరకటం మాకు ఒక గొప్ప వరమని,వారు చెప్పిన మాట చేసిన ప్రతి పని ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ మరియు సెక్రెటరీ దరీయవలి ఇంకా





మరెన్నో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, ఉన్నత పదవులు,ఉన్నత శిఖరాలను మరియు సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల చందు, రావిపాటి రాజా, నాదెండ్ల సుందర బాబు, పెనుమల మనోహర్, కొండెపాటి రమేష్, కొనికి సాంబశివరావు, కొమ్ము మోజేష్, నరసింహలు శ్రీకాంత్, అనిల్ తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఇంకొల్లు భారీ చోరీ కేసును చేదించిన పోలీసులు సిబ్బందిని అభినందించిన బాపట్ల జిల్లా ఎస్పీ

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడి శనివారం విలకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ.... చీరాల మండలం ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో లో జరిగిన చోరీ కేసులో చీరాల రూరల్ పోలీసులు 24 గంటల్లో ముద్దాయి మొహమ్మద్ షరీఫ్ ను అదుపులోకి తీసుకున్నారని అతని వద్ద నుండి 55,50,000 నగదు, 24 సవర్ల బంగారం రికవరీ చేయడం జరిగిందని అన్నారు. త్వరితగతిన కేసును చేదించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు అనంతరం సిబ్బందికి రివాడ్డు అందజేశారుఈ సమావేశంలో చీరాల డిఎస్పీ మొహమ్మద్ మొయిన్, రూరల్ సీఐ రమణయ్య, ఇంకొల్లు ఎస్సై సురేష్, సిబ్బంది ఉన్నారు.లి



# రెవెన్యూ మంత్రి చే తహసిల్దార్ కార్యాలయం ప్రారంభం...

**-" ఎమ్మెల్యే చిన్న రాజప్ప "**

కాకినాడ జిల్లా సామర్లకోట నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 5 :సామర్లకోట బలుసుల పేటలో నిర్మిస్తున్న తహసిల్దార్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి చేతులమీదుగా త్వరలో ప్రారంభించినట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం సాయంత్రం ప్రారంభానికి సిద్ధమవుతున్న తహసిల్దార్ కార్యాలయం పనులను ఎమ్మెల్యే చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నట్టు చెప్పారు. కార్యాలయానికి అవసరమైన అన్ని వసతులతో పూర్తవుతున్నందున త్వరలోనే రాష్ట్ర రెవిన్యూ మంత్రి చేతుల మీదుగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించినట్టు ఆయన చెప్పారు. అలాగే బలుసులపేట ఎస్సీ సామాజిక వర్గాలకు చెందినటువంటి ప్రాంతం కావడంతో ఇక్కడ ఎస్సి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ. 10 లక్షలు నిధులు ఇప్పటికే మంజూరు చేయగా



మరో రూ. 10 లక్షలు నిధులను కేటాయించనున్నట్టు చెప్పారు. ఎస్సీ సామాజిక వర్గ ప్రాంతానికి సమీపంలోనే తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు జరగడం మంచి పరిణామం అన్నారు.

# అంబరాన్నంటిన డా.బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు....





– వేడుకలలో పాల్గొన్న శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివాన్ చెరువు నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 5 :–భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త , భారత మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో డా.బాబు జగజ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో–ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి డా.బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి వారికి ఘన నివాళులు అర్పించారు.. అలాగే డా.సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ని గజమాలతో సత్కరించిన గ్రామస్తులు.. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు..

**మచిలీపట్నం,ఏప్రిల్5,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో**

స్వాతంత్ర్య సమర యోధుడు,మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్ జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు బందరులో ఘనంగా నిర్వహించారు.వివిధ దళిత సంఘాల నేతృత్వంలో జయంతి వేడుకలను కోలాహలంగా జరిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో,వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో,సంస్థల నేతృత్వంలో బాబు జగ్ జీవన్ రామ్ జయంతి వేడుకలు జరిగాయి.పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వున్న ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అందులో భాగంగా స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జగ్ జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భట్రాజు రాంబాబు,రజనీ,కోటేశ్వరరావు,రతన్ సింగ్,రామకృష్ణ,తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీవారి వకుళమాత..





**- గణపతిపీఠంలో 80వ జపయజ్ఞ నీరాజనం.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రియల్ 5 :–వకుళమాత చేతుల మీదుగా పద్మావతి కళ్యాణం పొందిన వేంకటేశ్వర స్వామి మాతృప్రేమకు మార్గదర్శకంగా నిలిచిన పెన్నిధి స్వరూపమని గణపతి పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. ద్వాపర యుగంలో తనను పెంచిన యశోధకు మరు జన్మలో వకుళ మాతగా తన కళ్యాణాన్ని జరిపించే భాగ్యాన్ని తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిగా సార్ధకం చేశారని తోమాలసేవలో మాతృమూర్తి సన్నిధిగా తులసిదళాల మాలతో అత్యంత పవిత్రంగా అలంకరిస్తారని పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు. శ్రీవారి 80వ జపయజ్ఞ పారాయణ సందర్భంగా శ్రీవారితో బాటుగా వకుళమాతకు పుష్పాభిషేకం జరిగింది.తిరుమల వెళ్ళిన వారు వకుళ మాత ఆలయాన్ని దర్శించి తరిస్తే జన్మ జన్మలకు తరగని మాతృప్రేమ సిద్దిస్తుంద న్నారు. వంద మంది మాతృ మూర్తులకు బట్టర్ మిల్క్ బాటిల్స్ పంపిణీ చేసారు. వరలక్ష్మి సత్య నూకరత్నం ఆదిలక్ష్మి అనంతలక్ష్మీ రాఘవమ్మ నూకాలమ్మ సరస్వతి మహేశ్వరి వైష్ణవి హారిక మున్నగు వారు శ్రీవారి భక్త భజన మండలి ఆధ్వర్యాన ఏడు వారాల ఏడు దీపాలతో ఆరాధన చేసిన వారికి తాంబూలాలు ప్రదానం చేసారు.ఫోటో: గణపతి పీఠంలో శ్రీవారి వకుళమాతకు నిర్వహించిన నీరాజనం

# డిఎస్ఏలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

కాకినాడ, ఏప్రిల్ 5 (నిజం ప్రతినిధి): రాష్ట్రస్థాయి సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ రగ్బి పోటీలకు ఎంపికైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు ది 05/04/2025 తేదీన శనివారం స్థానిక కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి మెన్ అండ్ ఉమెన్ ఎంపికలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ అధ్యక్షులు పాలపర్తి దొరబాబు డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి శ్రీనివాస్ కుమార్ ఈ ఎంపికలను ప్రారంభించారు ఈ ఎంపికలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలమూలాల నుండి 50 మంది మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు పాల్గొన్నారు 12 మంది మెన్ 8 మంది ఉమెన్స్ ఎంపికయ్యారు వీరు ఈ నెల 14. 15 తేదీలలో అనంతపురం జిల్లా లో జరుగుతున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో మన జిల్లా



నుండి పాల్గొంటారు ఈ ఎంపికులకు న్యాయం నిర్ణయాలుగా ఎల్. సతీష్.బి వంశీ. పి లక్ష్మణరావు వ్యవహరించారు.

# సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

**- ప్రజాస్వామ్యానికి పునాది**

**- విలువలతో కూడిన జర్నలిజం**

**- ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ప్రత్తిపాటి ప్రశంసలు**


చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 05చిలకలూరిపేట:సమాజంలో జర్నలిస్టుల బాధ్యత కీలకమని, విధి నిర్వహణలో ఎదరయ్యే సవాళ్లను ఎదుర్కొంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావడం అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇటీవల ఉగాది సందర్భంగా జిల్లా కలెక్టర్ పి అరుణ్‌కుమార్, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చేతుల మీదుగా ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అడపా అశోక్‌కుమార్, కార్యదర్శి షేక్ దరియావలిలు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తన నివాసంలో పురస్కారం అందుకున్న అడపా అశోక్‌కుమార్,షేక్ దరియావలిని శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారుజర్నలిజం ఒక సామాజిక బాధ్యత.. సమాజంలో ప్రగతి, చైతన్యానికి పునాది సమాచారమేనని, ఈ సమాచారాన్ని సమయానుసారంగా, నిష్పక్షపాతంగా ప్రజలకు అందించడం జర్నలిస్టులది ప్రధాన బాధ్యత అని చెప్పారు. జర్నలిస్టులు కేవలం వార్తల సేకరణకే పరిమితం కాకుండా సామాజిక సేవలోనూ అసాధారణమైన పాత్ర పోషించటం అభినందనీయమన్నారు. సుస్థిర ప్రజాస్వామ్యంలో నాలుగు మూలస్థంభాల్లో మీడియా ఒకటని, జర్నలిస్టులు నిబద్ధతతో వ్యవహరించినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని వెల్లడించారు. గతంలో విజయవాడ వరదల సమయంలో ప్రెస్‌క్లబ్ ద్వారా ఆహారాన్ని అందించే కార్యక్రమానికి తానే ప్రారంభించానని గుర్తు చేశారు. జర్నలిజం అంటే ఒక సామాజిక బాధ్యత అని, ప్రగతిశీల





సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల సేవలు, నిబద్ధత, నైతిక విలువలు భవిష్యత్తు తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ , తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరీ సదాశివరావు , రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్మోహన్ యడ్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబా,పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురుకొండ మల్లిబాబు, ఎడ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్త వాసు, రాష్ట్ర రైతు నాయకులు నాగపూర్ణ చంద్రరావు, 19వ వార్డు కౌన్సిలర్ నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

# వేసవి జల్లుకు పొంగిపొర్లుతున్న కాకినాడమురుగు కాలువలు...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 5 :–పూడికలు తీయించని వైనం .. మేజర్ డ్రెయిన్స్ పొడవునా పేరుకు పోయిన వ్యర్థాలువేసవి పూడికలు తీయక పోవడం వలన తీసిన పూడికలు తరలించక పోవడం వలన ప్రధాన కాలువల్లో వ్యర్ధాలు తొలగించక పోవడం వలన అవుట్ లెట్ మార్గాలు క్లియర్ చేయక పోవడం వలన శనివారం కురిసిన చిన్న పాటి వర్షానికి వీధులు రహదారులు అన్నింటా మురుగుకాలువల నీరు రోడ్ల మీదకు వచ్చింది. రద్దు చేసిన చెత్త చార్జీల భారం ప్రభుత్వం వహించకుండా కార్పోరేషన్ పై వదిలివేయడం వలన పారిశుద్ధ్య వాహనాలు కార్మికులు నిర్వహణ తగ్గిపోవడం వలన స్మార్ట్ సిటీ లో మురికి వాడలు ఎక్కువ అవుతున్నాయి. ఇకనైనా స్పెషల్ ఆఫీసర్ సమీక్షలు చేపట్టి గ్రీవెన్స్ హమీ మేరకు అఖిలపక్షం నిర్వహించి ప్రజారోగ్య పరిపాలన చక్కదిద్దాల ని ప్రజలు ప్రజా సంఘా లు కోరుతున్నాయి. ఆర్ అండ్ బి ప్రధాన రహదారుల కల్వర్టులు రైల్వే క్రాసింగ్ అవుట్ లెట్స్ రేచర్లపేట రైల్వే మేజర్ డ్రైన్ చీడీలపోర కాలువ ఉప్పుటేరు కెనాల్ సూపర్ బజార్ మెజిస్టిక్ వీధి కవర్ డ్రైన్ జి జి హెచ్ కెనాల్ డ్రైన్ నరసింహం రోడ్ మేజర్ డ్రైన్ రామకృష్ణారావు పేట ప్రధాన రహదారి కాలువ సంజయ్ నగర్ దుమ్ముల పేట రాజీవ్ కల్ప మేజర్ మురుగు కాలువల మార్గాలు కొత్తపేట మార్కెట్ ఓవర్ బ్రిడ్జి క్రాస్ డ్రైన్ పెద్ద మార్కెట్ వార్ఫ్ రోడ్ కెనాల్ కాలువ మార్గాలు క్లియర్ చేయాల్సిన అత్యవసరం వుందని పౌర సంక్షేమ సంఘం తెలియజేసింది. సమ్మర్ యాక్షన్ ప్లాన్ గా నూరు శాతం మురుగు కాల్వల పూడికలు తీయించి తరలించే ప్రక్షాళన చేయకుంటే మహా మురికి నగరంగా స్మార్ట్ సిటీ తయారయ్యే ప్రమాదం పొంచి వుందని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు.

# భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రియల్ 5బిక్కవోలు మండలం బలభద్రపురంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని స్వాతంత్రసమరయోధులు,సంఘసంస్కర్త, సమతావాది, తన పాలన దక్షతతో దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించి, కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం బిక్కవోలు,అనపర్తి మండల ఎన్ డి ఏ నాయకులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంచాంగం బుక్కు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 5: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఎన్టీవీ భక్తి టీవీ పంచాంగం ఆవిష్కరించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టీవీ ఆధ్వర్యంలోని భక్తి టీవీ సమక్షంలో ఉగాది పంచాంగం పుస్తకాన్ని ఆవిష్కరించరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ టివి ఆధ్వర్యంలో రాజకీయ విశ్లేషణలు, భౌగోళిక, సామాజిక సమస్యలే కాకుండా ధార్మిక కార్యక్రమాలను కూడా ప్రోత్సహించడం, స్వయంగా నిర్వహించడం అభినందించ తగిన విషయమని ఆయన కొనియాడారు. ఉరుకుల, పరుగుల జీవితంలో డిజిటల్ మీడియా పాత్ర క్రియాశీలకంగా ఉన్న సమయంలో కూడా ధార్మిక కార్యక్రమాలను చేపడుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి ఏటా రాష్ట్ర రాజధాని లోని ఎన్టీఆర్ గార్డెన్ లో నెలరోజుల పాటు కోటి దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే ప్రతి ఉగాదికి ఉగాది పంచాంగం పుస్తకాన్ని రూపొందించి పాఠకులకు, వీక్షకులకు అభిమానులకు పంపిణీ చేయడం సంతోషం అన్నారు. తమవంతుగా అన్ని విధాల సేవలందిస్తున్న ఎన్ టీవీ సంస్థలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టీవీ రిపోర్టర్ ఎడ్ల.సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ మధుసూదన్, డీఎస్పీ సంపత్ రావు, ఎస్సీ డెవలప్మెంట్ జిల్లా అధికారి సునీత, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రయ్య, సేవాలాల్ సేన నాయకుడు సంతోష్, లక్ష్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ఏటూరునాగారం (నిజం చెపుతాం) ఏప్రిల్ 5: ఏటూరునాగారం మండలం లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. లబ్ధిదారుల వివరములు సి ఎచ్.రమేష్ 17500, మాచర్ల చంద్రయ్య 26500, ఆకుల మల్లమ్మ 30000, గడ్డం సాత్విక్ 45000, కొత్తపల్లి పుల్లమ్మ 21000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, రాష్ట్ర ఆర్టీఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, పీఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, ఎండీ సలీం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,%ఎ%టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు, కొండాయి మహేష్, వికాస్, వావిలాల సుదర్శన్, భరత్, సర్దార్ పాషా, కొండాయి రమేష్, ఆలం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మెడికల్ కళాశాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయ జయంతి వేడుకలు





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు యందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్లకు పతి మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరించి వారికి నివాళులు అర్పించడం జరిగింది .అనంతరము కళాశాల కార్యాలయ సిబ్బంది మరియు కళాశాల వైద్య విద్యార్థులు కూడా జగ్జీవన్ రామ్ కు నివాళు లు అర్పించడం జరిగింది .అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ జగదీష్ సూపర్డెంట్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు .వారు స్వాతంత్ర్య సమరయోధులనిఅలాగే దేశానికి వివిధ రకాల సేవలు అందించారని తెలిపారు . సమానత్వం కొరకు ,దళిత వర్గాల అంటరానితనం నిర్మూలన కొరకు ,విశిష్ట సేవలు అందించారనీ తెలిపారు .ఈ సందర్భంగా తెలిపారు .అనంతరము డాక్టర్ లకుపతి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమనితెలిపారు .దళితులకు సమానత్వం సాధించడానికి ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు .జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారని ,ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశారని ,కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయం యొక్క ఆధునికరణకు గనణీయంగా కృషి చేశారని తెలిపారు .ఆయన చూపిన మార్గంలో మనము నడుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారుతెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తిరుపతయ్య హెల్త్ ఎడ్యుకేటర్ మరియు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని ఘనంగా నిర్వహించారు...




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5, (నిజం న్యూస్).భారతదేశ స్వతంత్ర సమరయోధులు, సమతవాది, దళిత వర్గాల ఆశాజ్యోతి చంద్ర సంస్కర్త భారత దేశ దళిత మొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, దళిత రత్న కామ సంజీవరావు, లు ఆయన విగ్రహానికి ఘనంగా నివాళు లుఅర్పించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళి నాయక్, ప్రభుత్వ విప్ రాంచంద్రనాయక్, దళిత రత్న కామ సంజీవ రావు, లు మాట్లాడుతు.భారత జాతి కోసం తన జీవితం మొత్తం త్యాగం చేసిన ఘనత ఆయినది. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉండి అనేక పదువులు అనుభవించి పేదలు దళితుల హక్కుల కోసం పోరాడిన ఘనత తనదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో,ఇనుగుర్తి సుధాకర్ ఏబిఎఫ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు,దర్శనం రామకృష్ణ, న్యాయవాది,పొన్నాల యుగేందర్ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,బోడ లక్ష్మణ్ నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుమందుల రఘు, సామాజిక దళిత ఉద్యమకారుడు, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రాం






ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం.రవి చందర్ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహోత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశంలోహాహరిత విప్లవం, భారతహావ్యవసాయాన్నిహాఆధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామకృష్ణ,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఊరూరునా సన్నబియ్యం.. ఊరంతా ఆనందమయం.



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 5: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారము శనివారం జూబ్లీ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చల్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీ నగర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అనంతరం చల్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, వ్యవసాయ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, పేదవాడు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్యశ్రీ పథకం కింద 10లక్షల వరకు వైద్యం చేయించుకొనుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు, ప్రతి పేదవారు తల్లిదండ్రులు పిల్లలు ప్రతి ఇంటిలోనికి సన్న బియ్యం అందజేయాలని దృఢ సంకల్పంతో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం అందజేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి జూబ్లీ నగర్ గ్రామం పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగిటి సుధాకర్, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, భూగులోని వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ మునిగాల పాపారావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల రమణారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కావాటి రాజు, మాజీ ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్రావు, పసుల మహేందర్. ఇంగురాజు. నీరటి శ్రీను, గూటం పురుషోత్తం రెడ్డి, యూత్ నాయకులు తరీగొప్పుల సునీల్, పసుల రాజేందర్, డీలర్ చందు, పసుల మొగిలి, కనకం నిరంజన్, కాజిపేట రఘు, మహిళలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి...








**- ఎస్టీ కమిషన్హుస్సేన్ నాయక్.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజనులు అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# రామప్ప ను సందర్శించిన మిస్ వరల్డ్ బృందం





ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నది ఆ సందర్భంగా పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ఐపీఎస్ మరియు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మరియు పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు గమరియు జిల్లా అధికారులు తో ఈరోజు మిస్ వరల్డ్ బృందం విజిట్ గురించి ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకి ఏ విధంగా చూపెట్టాలి మరియు సరస్సులో బోటింగ్ కాటేజ్ విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రామ్ వీటన్నిటికీ సంబంధించి ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు కలెక్టర్ గారు మరియు పర్యాటకశాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరే పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు దీని తర్వాత మళ్లీ హైదరాబాదులో స్మిత సబర్వాల్ మేడం దగ్గర మీటింగ్ తీసుకొని ఫైనలైజ్ చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు పురావస్తు శాఖ అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**- గంధం పరంజ్యోతి, పట్టణ ప్రధాన కార్యదర్శి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం)స్వతంత్ర సమరయోధులుగా, రాజకీయ నాయకులుగా, ఉప ప్రధానిగా,దళితులు అణగారిన వర్గాల అభ్యున్నతి సంక్షేమం కోసం అలుపెరగని కృషిచేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటుచేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బి,ఆర్,ఎస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ దళితులు అనిచివేతకు గురైన వర్గాల కొరకు అండగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో,జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నాగనమోని నాగమ్మ,టిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ,ఉంగ్లం తిరుమల్, తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి...

**- డిఎస్ మహేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డిఎస్ మహేష్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడని, ఉత్తమ పార్లమెంటు మెంబర్ గా, కులరహిత సమాజం కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, డీలర్ విజయ్ కుమార్, రామచంద్రయ్య, బిజెపి రమేష్, తిరుపతయ్య,డీలర్ కేతమ్మ, గుండెల ఆంజనేయులు, మహేష్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, నాగభూషణ్, నక్కల భాస్కర్, ఎరుకలి శాంతయ్య,లింగంమూర్తి, ఏర్పుల రాములు, శివానంద, అనంతరెడ్డి, తిరుపతి రెడ్డి, గొల్ల మల్లన్న, వెంకటేష్ గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





**- వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం)ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ.చిట్యాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని 36, 37వ రేషన్ షాపులలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3309మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు.ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని ఎమ్మెల్యే వివరించారు.కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డా" బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం)డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ.ప్రజాస్వామికులు. స్వాతంత్ర్య పోరాట యోధుడు, మంచి పాలనా దక్షత కలిగిన నాయకుడు, అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న, దేశంలో సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి, డా. బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.మాజీ ఉప ప్రధాని డా" బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు మరియు గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా కూడా దేశానికి సేవలు అందించారని అన్నారు. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారని, విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా గాంధీతో కలిసి స్వతంత్ర ఉద్యమం లో పాల్గొన్నారని, మొదటి మంత్రివర్గంలో స్థానం సంపాదించి దేశానికీ సేవలు అందించారని అన్నారు. కరువు కోరల్లో చిక్కిన భారతావనికి వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని.యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని ఇటువంటి మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, వారి దేశానికి చేసిన సేవలని యువత, స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెకటర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డీసీఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, డీసీఆర్బీ, ఎస్బి, ఐటీకోర్, సీసీఎస్, క్లూస్ టీం, సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కి నివాళు లర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం)స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మరియు డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కలిసి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిగారు మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ గారని కొనియాడారు. అంటరానితనాన్ని, కుల వివక్షకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారాని గుర్తు చేశారు. స్వతంత్ర సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే మహానుభావుడు, దార్శినికుడు బాబూ జగ్జీవన్ రామ్ గారని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం..



**- ప్రజా సమస్యలపై 45 రోజుల పాటు వారోత్సవాలు**
**- మాపై దాడులు చేయాలని చూస్తే సహించేదిలేదు**
**- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం)జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ నివాసంలో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, అఖిలపక్ష ఐక్యవేదిక రిజిస్టర్ అయి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజా సమస్యలపై వినూత్నంగా వారోత్సవాలు జరిపాలని నిర్ణయించడం జరిగిందని, ఇంతకుముందు ప్రజలు వచ్చి సమస్యలు చెప్పేవారని, ఇకనుండి ప్రజల వద్దకే పోయి సమస్యలను స్వీకరించి వార్డు, ఊరు, మండలం, జిల్లా కమిటీలు వేయడం జరుగుతుందని, ప్రజలు చెప్పే సమస్యలన్నీ ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అవి పరిష్కారమయ్యే వరకు పోరాడుతామని, ఇప్పటివరకు మాపై జరిగిన దాడులు సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపై ఎవరైనా మాపై దాడులు చేయాలని చూస్తే ప్రజల సమక్షంలోని ఎదుర్కొంటామని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శివకుమార్, పుట్టపాక బాలు,పాషా,కుమార్, శ్రీనివాసులు, సురేష్, రాముడు, కృష్ణయ్య, నాగరాజు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు

# జగ్జీవన్ రాం జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

**- కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎమ్మెల్యే మేఘారెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం) స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల తో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకొస్తుందని చెప్పారు.రాబోయే రోజుల్లో జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో అణగారిన వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారుత్వరలోనే ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ కులాల సమస్యలపై చర్చించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలో బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల పేరుతో భవనాల ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని చెప్పారు.అంతేకాకుండా వనపర్తి లో నిర్మించిన టౌన్ హాల్ కు అంబేద్కర్ పేరు పెట్టి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చునని వారు సూచించారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ (నమూనా గృహాన్ని) సందర్శించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే సూచించారు.వారితోపాటు డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



# సభ్యత్వాల నమోదుతో యాదవ సంఘాన్ని బలోపేతం చేస్తాం

**-గనవేని మల్లేష్ యాదవ్**

జగిత్యాల జిల్లా ఏప్రిల్ 5(నిజం చెపుతం)జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సభ్యత్వాలు నిర్వహించి జిల్లా యాదవ సంఘాన్ని బలోపేతం చేస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..శనివారం మెట్ పల్లి మండలం విట్టం పేట-మెట్ల చిట్టాపూర్ గ్రామ యాదవ సంఘాల సమావేశంలో జిల్లా ముఖ్య సలహాదారులు తొట్ల చిన్నయ్య యాదవ్ , ఇంచార్జిలు అంకం శంకర్ యాదవ్ లక్కం మహిపాల్ యాదవ్ , పోతారపు రమేష్ యాదవ్ ,సురేష్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వాల నమోదుతో సంఘ బలోపేతం, యాదవులకు జరుగుతున్నా, అన్యాయాలు, సమస్యల పరిష్కారం, హక్కుల సాధన గురించి చర్చించారు.అనంతరం విట్టంపేట-మెట్ల చిట్టాపూర్ గ్రామాల యాదవ సంఘ సభ్యులు మొత్తం 42 మంది సభ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్.ఈ కార్యక్రమంలో.పాక



భార్గవ్ యాదవ్, మహేష్ యాదవ్, రెబ్బాస్ రాజన్న యాదవ్, నక్క గంగాధర్ యాదవ్, దండికే శ్రీనివాస్ యాదవ్, ఎర్ర రాజేందర్ యాదవ్, ఎర్రగొల్ల రాజ మల్లు యాదవ్, రాజం యాదవ్,సురేష్ యాదవ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అశ్రునయాల మధ్య విక్రం రెడ్డి ...అంతిమయాత్ర

**- ఎమ్మెల్యే లు మందుల సామెల్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు,మాజీ ప్రజాప్రతినిధులు పరామర్శ.**

**- మూగబోయిన వెంపటి గ్రామం**

తుంగతుర్తి, ఏప్రిల్ 5 నిజం చెపుతాంఅనారోగ్యంతో మృతి చెందిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వెంపటి గ్రామం మాజీ సర్పంచ్ దాయం విక్రం రెడ్డి అంత్యక్రియలు శనివారం మండల పరిధిలోని వెంపటి లో నిర్వహించారు. విక్రమ్ రెడ్డి సతీమణి, కుమార్తె ఝాన్సీ రెడ్డి, కుమారుడు పృథ్వీరాజ్ స్థానికులను చూసి బోరున విలపించారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన వందలాది మంది అభిమానులు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.భౌతికకాయాన్ని వైకుంఠ రథంలో గ్రామంలో ఊరేగించారు. అనంతరం పాడెలో ఆయన భౌతికకాయాన్ని తరలించగా కుమారుడు పృథ్వీరాజ్ చితికి నిప్పుపెట్టారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్,సూర్యాపేట శాసనసభ్యులు , మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు విక్రమ్ రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానికుల తోపాటు వందలాది మంది అభిమానులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, డప్పు కళాకారులు, కోలాట కళాకారులు తరలివచ్చి అశ్రునయనాల మధ్య జై విక్రమ..



జై..జై విక్రమా.. అంటూ విక్రమ్ రెడ్డికి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిజెపి నాయకులు మల్లెపాక సాయిబాబా, కత్తుల నరేష్, గాజుల మహేందర్ జగదీష్ రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ తాటి విజయమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లు రాంచంద్రారెడ్డి కటకం వెంకటేశ్వర్లు కొండారాజు నరసింహారెడ్డి, భాష పోయిన వెంకన్న, యాకయ్య, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఎ రజాక్, మాజీ ఎంపీపీలు తాటికొండ సీతయ్య, గాజుల యాదగిరి నెమ్మాది బిక్షం, కవిత రాములు, సూర్యాపేట మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, శ్రీరామ్ రెడ్డి, యాదగిరి, ఉప్పలయ్య కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

తుంగతుర్తి ఏప్రిల్ 5 నిజం చెపుతాంస్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని తుంగతుర్తి మండల కేంద్రం లో శనివారం విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతు సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండం రామ్మూర్తి



యూత్ కాంగ్రెస్ నూతనకల్ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్ దాసరి శీను అజయ్ కలకోట్ల మల్లేష్ మాచర్ల అనిల్ వెంకన్న వంశి ,సిద్ధిక్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# 2500 గల నిత్యవసర సరుకులు పంపిణీ.

నెరేడుచెర్ల ఏప్రిల్ 5 నిజం చెపుతాం న్యూస్:నెరేడుచెర్లమున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ లో ఏం డి జమీరుద్దీన్ కి , ఉత్తిరిత్య తాపీ మేస్త్రి నెలకితం కాలు విరిగి ఆపరేషన్ అయి పని చేసుకోలేని పరిస్థితిలో ఉండగా అతనికి రెండో వార్డ్ మాజి కౌన్సిలర్ మరియు టౌన్ ప్రధాన కార్యదర్శి రనపంగా నాగయ్య గారు అతని దగ్గరికి వెళ్లి ఎలా ఉన్నాడు అని తెలుసుకుని అడిగి వారి కుటుంబానికి అవసరమయ్యే 25 కేజీల రైసు, నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. పలువురు అందరూ నాగయ్య గారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, గజ్జల



కోటేశ్వరరావు , పొన్నం సుఖేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# భారత భూమాతకు వక్ఫ్ సంకెళ్ల విముక్తి ఘట్టం అద్భుతం : పోకల

ఒకే దేశం - ఒకే చట్టం పేరుతో అద్భుత ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి భారత భూమాత సంకెళ్ల బంధ విముక్తి కోసం వక్ఫ్ బోర్డు విషకోరలను పార్లమెంటులో పెకిలించి వేసిన రసవత్తర ఘట్టం చిరస్మరణీయమని భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్రంలోని భారతీయ జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిపాదిత సవరణ బిల్లు ఆమోదం పొందిందన్నారు. అబ్దుల్లాలు కాని వాళ్ళ తల మీద ఖాన్ గ్రేస్ పెట్టిన బస్మాసుర హస్తం నుంచి బంధ విముక్తులను చేసిన ఘనత భారతీయ జనతా ప్రభుత్వాన్నిదన్నారు. విపక్షాల విమర్శలను తిప్పుకొడుతూ సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీ 38 సార్లు సమావేశమై 112 గంటలు చర్చలు జరిపి 286



సంస్థల అభిప్రాయాలను సేకరించి పలు సవరణలు మార్పులతో బుధవారం ఆమోదించిందని తెలిపారు. ఇట్టి వక్ఫ్ బోర్డులోని ఆస్తుల ప్రయోజనాలను పొందే వారి జాబితాలో తొలిసారి పాస్మాండ ముస్లింలు, ముస్లిం మహిళలు, నిరుపేద ముస్లింలకు, అనాధలకు లబ్ధి చేకూర్చే విధంగా రూపొందించబడిందన్నారు. భారతదేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఆర్టికల్ 370,త్రిబుల్ తలాక్ లాంటి చట్టాలను రద్దు పరచడం గొప్ప విషయం అన్నారు. , 500 ఏళ్ల రామ మందిరం కళను సాకారం చేసి, %జూూా% ను అమలు పరచడం యావత్ జాతికి గర్వకారణం అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి, మదర్ సాలా నియంత్రణ, అందరికీ ఒకేలా జనాభా నియంత్రణ చట్టం, దేవాలయ - ప్రార్థన మందిరాల చట్టం రద్దు, రాజ్యాంగంలో అక్రమంగా జొప్పించిన పదాల తొలగింపు లాంటివి చేపట్టి పటిష్ట నవ భారతం నిర్మించాలని కోరారు.


# భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి

నెరేడుచెర్ల ఏప్రిల్ 5 నిజం చెపుతాం న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావుకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని, ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడని కుల రహిత సమాజం కోసం పాటుబడిన బడుగు బలహీన వర్గాల నేత అని,, దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన కొనియాడారు. బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ..... కుల రహిత సమాజం కోసం యావత్ జీవితం పోరాడిన మహా నేత అని, స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప



ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జీవితం ఆద్యంతం ఆదర్శనీయమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, తక్కెళ్ళ నాగార్జున చారగుండ్ల సాయి,,కోడూరి వినయ్, రాహుల్, గణేష్ యరమాద శేఖర్ పాల్గొన్నారు

# శ్రీరామ నవమి వేడుకలు.. ప్రారంభం...





**- కల్లూరు గ్రామం అంతా రామమయం**

**- దిగ్విజయంగా ద్వార పాలకులు, శిఖరం పున: ప్రతిష్ట కార్యక్రమం**

నేరేడుచర్ల:లిఏప్రిల్ 5 నిజం చెపుతాం న్యూస్:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు శనివారం ప్రారంభించారు. 2012లో ఆనాటి గ్రామ పెద్దలు నిర్మించిన ఆలయం నాటి నుండి నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ కొంగు బంగారంగా కొలుస్తున్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నూతనంగా ద్వారపాలకలు, శిఖర పున: ప్రతిష్ట కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కోదాడ బ్రహ్మశ్రీ వావిలాల లక్ష్మీనారాయణ సిద్ధాంతి వారి శిష్య బృందం, గ్రామ పురోహితులు నాగులపాటి రాఘవ శర్మ ఆధ్వర్యంలో కల్లూరు శ్రీ కోదండ రామాలయం ట్రస్టు ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించి యజ్ఞ హోమాలు నిర్వహించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణానికి గ్రామస్తులు కుటుంబాలతో సహా అందరూ తరలివచ్చి కనులారా తిలకించాలని స్వామి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, గ్రామ ప్రముఖులు చలసాని శ్రీనివాస్ రావు, కొడాలి భాస్కర్ రావు, కొడాలి పట్టయ్య, వల్లభనేని శ్రీహరి, చలసాని మాధవ రావు, కొంజేటి కరుణాకర్ రావు, చలసాని వెంకన్న, చలసాని నాగేశ్వరరావు, సిరికొండ జానకి రాములు, మేకపోతుల శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, నందిపాటి గురువయ్య, బుడిగె రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, సిరికొండ ప్రేమ్ కుమార్, మేకపోతుల నాగరాజు, సిరికొండ నవీన్, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, సంకబుడ్డి శ్రీనివాస్, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలి భార్గవ్, లక్కమల్ల నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి 14 వ వార్డు ప్రజలు పాలాభిషేకం

హుజూర్ నగర్ ఏప్రిల్ 5 నిజం చెపుతాంన్యాస్పౌరసరఫరాల మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల అందరికీ సన్న బియ్యం ఇచ్చేందుకు కృషి చేసినందుకు 14 వ వార్డు ప్రజల పరిధిలో పాలాభిషేకం చేయడం జరిగింది హుజూర్నగర్ పట్టణం14 వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ 14 వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటానికి వార్డు ప్రజలచే నినాదాలు ఇచ్చి పాలాభిషేకం చేయడం జరిగింది పెద్దలు మల్లికార్జున రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చలువతో పేద రేషన్ కార్డుదారులందరికీ శ్రీమంతులు తినే బియ్యాన్ని పేదలకు అందిస్తున్నందున ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అదేవిధంగా సబ్సిడీ గ్యాస్. ఫ్రీ కరెంట్. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ప్రతి ఒక్కరికి 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య బీమా. సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలందరూ పండుగ వాతావరణం లాగా ప్రతిరోజు ఆనందంతో సంబరాలు జరుపుకుంటున్నారని మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు వార్డించార్జ్



కొల్లపూడి యోహాన్. దుగ్గి సైదులు. కోలపుడి కాంతయ్య. కొల్లపూడి ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

జగరిడేపల్లి ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని వెలిదండ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గండు రాంబాబు ట్రాక్టర్ ద్వారా పొలంలోకి మట్టితోలుతో టాక్టర్స్ రివర్ చేస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ లేవడంతో పల్టీ కొట్టడంతో డాక్టర్ కింద పడడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. గ్రామస్తుల సహాయంతో ట్రాక్టర్ కింద నుండి రాంబాబును బయటకు లాగి 108 వాహనంలో హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# రేషన్ సన్న బియ్యం భోజనం చేసిన మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ ఏప్రిల్ 5 నిజం చెపుతాం న్యూస్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హుజూర్ నగర్ పట్టణం లో సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల అనుసారం స్థానిక దళితవాడ తిలక్ నగర్ లో దళితులతో కలిసి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ భాగంగా రేషన్ కార్డు ద్వారా తీసుకున్న సన్నబియ్యంతో సహపంతి భోజనముకు జడ సుధాకర్ సుజాత ఇంట్లో, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దగ్గుపాటి కవిత బాబురావు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భోజనం చేయడం జరిగిందని హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తంకుమార్ రెడ్డి ప్రతిష్టాత్మక తీసుకొని పథకం ప్రారంభించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు ద్వారా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇస్తుంటే తట్టుకోలేక ప్రతిపక్షాలు లేనిపోని అబండాలు వేస్తుందని, పేద ప్రజలు సన్న బియ్యం తింటే ఓర్వలేక ఇటువంటి నీచ సంస్కృతి మాటలు మాట్లాడుతున్నారని,గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎంటి రామారావు రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చినప్పుడు దేశవ్యాప్తంగా ఏ విధంగా అయితే చరిత్రలో నిలిచిపోయిందో, అదేవిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కూడా చరిత్రలో సువర్ణ అక్షరాలతో



నిలిచిపోనున్నదని, రాబోయే రోజులు రేషన్ ద్వారా ఇందిరమ్మ అభయహస్తం పేరు మీద 9 రకాల సరుకులు ఇవ్వనున్నారని సన్న బియ్యం పంపిణీకి కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దగ్గుపాటి బాబురావు కవితా దంపతులను మరియు ఆహ్వానించిన జడ సుధాకర్ కుటుంబాలను శాలువాతో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి కవిత బాబు రావు,సులువ చంద్రశేఖర్, వల్లపుదాస్ కృష్ణ, సైదా మేస్త్రి, కోడిమెల లక్ష్మణ్, దగ్గుపాటి రమేష్,పిల్లి శివ, గొట్టిముక్కుల రాములు,బొల్లెద్దు అరుణ్ ,కొలపూడి కళ్యాణ్,జడ సుధాకర్,జడ సుజాత,దగ్గుపాటి సుశీల దగ్గుపాటి అపరంజమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ట్ విభాగంలో హుజూర్నగర్ గురుకుల విద్యార్థులకు 15 ఇంటరనేషనల్ అవార్డ్స్

హుజూర్ నగర్ ఏప్రిల్ 5 నిజం చెపుతాం న్యూస్ హుజురనగర్: ముంబాయి కి చెందిన రంగోస్తవ్ సెలెబ్రేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచం వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో నిర్వహించిన వివిధ ఆర్ట్ విభాగాల్లో హుజురనగర్ గురుకుల విద్యార్థులకు పలు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చినట్లు తెలంగాణా సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దున్న వెంకటేశ్వర్లు, మరియు డాక్టర్ నాగజాను సూరేపల్లి, శనివారం ఓ ప్రకటనలో తెలిపారు . రంగోస్తావ్ సెలెబ్రేషన్స్ సంస్థ వివిధ విభాగాలలో జాతీయ స్థాయి లో అవార్డ్స్ వచ్చిన వారికే మళ్ళీ ఫిబ్రవరి లో రంగోస్తావ్ సెలెబ్రేషన్స్ జరిపిన హుజుర్నగర్ గురుకుల 15 స్టూడెంట్స్ కి,15 ఇంటర్నేషనల్ ప్రైజ్ మరియు అవార్డులు లభించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు . స్కూల్ కి, ప్రిన్సిపాల్ కి, ఆర్ట్ టీచర్కి,ఇంటర్నేషనల్ అవార్డ్స్ వచ్చినాయి. అలాగే స్టూడెంట్స్ కి ఎక్కువ అవార్డులు లభించటంతో ఆర్ట్ టీచర్ అయిన డాక్టర్ నాగజాను సూరేపల్లి కి, ప్రిన్సిపాల్ %ఊ%స్టాఫ్ అభినందనలు తెలిపినారు. ఈ పోటీలలో పాల్గొన్న నందిపాటి హర్షిత్ 5 వ తరగతి (కలరింగ్ లో ) రెండో ప్రైజ్ %ఊ% ఇంటర్నేషనల్ అవార్డు ,వట్టేపు కార్తీక్ 9వ తరగతి (పెయింటింగ్ ) ఇంటర్నేషనల్ స్థాయి లో మూడో ప్రైజ్,%ఊ% అవార్డు, నకిరేకంటి రాకేష్ 8వ తరగతి (కోల్లోజ్ మేకింగ్ కి ఇంటర్నేషనల్ స్థాయిలో 4 ప్రైజ్ %ఊ% అవార్డు,చెడపంగు సాయినవీన్ ఇంటర్నేషనల్ స్థాయి లో కోలాజ్ మేకింగ్ లో 6 వ ప్రైజ్ %ఊ%మెడల్, అమరారపు అభిషేక్ 6 వ తరగతి కలరింగ్ లో 7 వ ప్రైజ్



%ఊ%అవార్డు మరియు వివిధ స్టూడెంట్స్ అందరికి కలిపి 15 కి 15 ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్స్ వచ్చినాయి. రంగోస్తావ్ సెలెబ్రేషన్స్ సొసైటీ వివిధ విభాగాలలో కలరింగ్,టాటూ మేకింగ్, స్కెచ్, గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, కొలాజ్, ఫోటోగ్రఫీ, కార్టూన్ మేకింగ్, హ్యాండ్ రైటింగ్,ఇంటర్నేషనల్ అవార్డ్స్ వచ్చాయని ప్రిన్సిపల్ మరియు ఆర్ట్ టీచర్ తెలిపారు. అవార్డు లు సాధించిన విద్యార్థులను స్కూల్ లో ప్రైజెస్ %ఊ%అవార్డ్స్ ఇచ్చినారు %ఊ%అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,జూనియర్ ప్రిన్సిపాల్,హౌస్ మాస్టర్లు, వెంకన్న, రాంబాబు,డాక్టర్ అంజయ్య, క్రిష్ణయ్య,రాజశేఖర్, నవీన్,బాల లలిత,యాస్మిన్ ప్రమీల, జీనాథ్, రాణి,జ్యోతి శ్రీనివాస్,పర్వీన్, టీచింగ్ మరియు అల్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

# ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి కన్నూరి సాయి తేజ వినతి...

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామగుండం యం ల్ ఏ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి తెలంగాణ క్యాబినెట్ లో రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇవ్వాలి, తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా, రామగుండం నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో, 2004వ సంవత్సరంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర షాప్ చైర్మన్ గా మక్కా న్ సింగ్ రాజ్ ఠాగూర్ బాధ్యత స్వీకరించి, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో సేవ చేసారు, తెలంగాణ రాష్ట్రంలో 2023 సంవత్సరంలో శాసనసభ ఎన్నికల్లో, రామగుండం యం ల్ ఏ గా అత్యధిక మెజార్టీగా గెలుపొందినారు, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించినారు, మరియు, పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ కి అత్యధిక మెజార్టీతో యం పి గా గెలిపించడానికి కృషి చేసినారు, , రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, భారత్ జూడో యాత్ర కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో బలోపేతానికి పూర్తి స్థాయిలో సేవనందించినారు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు.రామగుండం నియోజకవర్గం లో, సింగరేణి కలరిస్ కంపెనీ, న్ టి పి సి,



ర్ ఫ్ సి ఐ, సోలార్ ప్లాంట్, బి థర్మల్ ప్రాజెక్ట్, సిమెంట్ ఫ్యాక్టరీ, పరిశ్రమాలు ఉన్న ప్రాంతము ఇట్టి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం, మరియు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై, ప్రజా సేవకై పనిచేయడం కోసం, యం ల్ ఏ మక్కా న్ సింగ్ రాజ్ ఠాగూర్ కి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని, కన్నూరి సాయి తేజ వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# రేషన్ బియ్యం స్వాధీనం

### సిఐ వేణుగోపాల్ రావు..

మాడ్గుల ఏప్రిల్ 05 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం నాగిళ్ళ గ్రామ శివారులో 9 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఏపీ 11ఎక్స్3870 గల ఆటోను నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు స్వాధీనం చేసుకొని ఆటో డ్రైవర్ జెనిగల మహేష్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ రావు చెప్పారు.



# కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి... కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల రైల్ విహార్ కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సీసీ రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి, సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. సీసీ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతగా క్యూరింగ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ...డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, రైల్ విహార్ కాలనీ అసోసియేషన్



శ్రీనివాస రావు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, కామేశ్వర రావు, వెంకటరమణ, బలరామ్, సురేష్, శ్రీనివాస్, బాబురావు, మణి, ఈశ్వర్ రావు, వినయ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిళ్ళలో మినీ భూసార పరీక్ష కిట్లు పంపిణీ

మాడ్గుల,ఏప్రిల్ 5(నిజం చెపుతాం):మాడ్గుల మండల పరిధిలోని నాగిళ్ళ గ్రామ రైతు వేదికలో భూసార పరీక్ష అవశ్యకత గురించి రైతులకు వివరించి కిట్లు పంపిణీ చేశారు.సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ మాట్లాడుతు భారతీయ వరి పరిశోదన సంస్థ హైదారాబాద్ రూపొందించిన మిని సాయిల్ కీట్ తొ మట్టి పరీక్ష చెసే విధానం పై శిక్షణ ఇచ్చి, షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక పథకం ద్వారా 20 మంది ఎస్ సి రైతులకు ఉచితంగా కిట్లు పంపిణీ చేసారు.రైతులు విధిగా తమ నేల పరీక్షలు జరిపి పోషక లోపాలు సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చూచించారు, ఈ కిట్ తో రైతు స్థాయిలోప్రధాన పోషకాలు నత్రజని,పోటాష్,భాస్వరం, ఉదజని స్థాయి, పరీక్ష చేసే విధానం పై శిక్షణ ఇచ్చారు. రైతులు నేలను సారవంతంకు చేపట్టాల్సిన చర్యలు పశువుల ఎరువు,పచ్చిరొట్ట పైర్లు వేసి భూమిలో కలియ దున్నడం, జీవన ఎరువులు, పంట మార్పిడి,చెరువు మట్టి వంటివి రైతులు తమ నేల సారవంతం చేయుటకువిధిగా పాటించడం వల్ల మొక్కలు ఆరోగ్యంగా పెరిగి ఆశించిన దిగుబడి పొందే అవకాశం ఉందని తెలిపారు.నూనె గింజల పరిశోదన సంస్థ శాస్త్రవేత్త డా.రమ్య నువ్వుల పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు,సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు తెలియజేసారు ,నేల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు చేపట్టల్సిన యాజమాన్య పద్ధతులు,పంట దిగుబడి పెంచే పద్ధతులు వివరించారు,రైతులు మారుతున్న పరిస్థతులకు అనుగుణంగా



ఎప్పటికప్పుడు పంటల సాగు విధానంలో మెళకువలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు,సేంద్రీయ విధానంలో ఎరువులు పురుగుమందులు తయారీ నేర్చుకోవాలని తెలియ జేశారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వచ్చే పంటలు పండిచాలని ముఖ్యంగా నువ్వుల పంటసాగు చేసి విలువ జొడింపు చేయడం వల్ల అధిక ఆదాయం పొందడం జరుగుతుంది అని తెలియజేశారు,ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజేష్, సీడ్ సెక్షన్ శ్రీధర్,మాజీ ఎంపీటీసీ సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం,మహేష్, రైతులు పాల్గొన్నాను.

# ప్రభుత్వ నిబంధలు పాటించాలి ...

### - షాద్ నగర్ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం తీర్మానం

షాద్ నగర్ ఫిబ్రవరి 5 (నిజం చెపుతాం ):ఇకపై ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఏ ఒక్కరు దానిని అతిక్రమించకుండా ధన్వంతరి సంఘానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందంటూ.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జి. రాజు ఆధ్వర్యంలో జరిగిన అత్యవసర సమావేశానికి పలువురు ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ప్రధానంగా కొన్ని విషయాలపై చర్చ జరిపినట్టు వారు తెలిపారు. క్లినిక్ పేర్లను వాడరాదని వాటిని వెంటనే తొలగించాలని సూచించారు. అదేవిధంగా బోర్డులపై పేరుకు ముందు డాక్టర్ అనే పదాన్ని వెంటనే తీసివేయాలని అలాంటి పేర్లు పెట్టకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అత్యవసర వైద్యం, మందులు ఇవ్వరాదని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సూచించిన మేరకు నిబంధనలకు లోబడి ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. కొందరి అత్యుత్సాహంతో ఇలాంటి విపత్తులు ఏర్పడుతున్నాయని ఒకరి కోసం అందరూ ఇబ్బందుల పాలు అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సమావేశంలో కొందరు ప్రస్తావనకు తెచ్చారు. షాద్ నగర్ పట్టణంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జరుపుతున్న దాడుల సందర్భంగా ఈ ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అధికారుల ఆకస్మిక దాడులను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సంఘం



తీర్మానించిన విధంగా లోబడి వైద్యం అందించాలని ప్రాథమిక వైద్యం తప్ప ఇతర వైద్యాలు చేయకూడదన్న నిర్ణయానికి వచ్చారు. ఎవరో ఒకరిద్దరు తప్పులు చేయడం వల్ల గ్రామీణ వైద్యుల వృత్తికి ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నట్టు ఈ సమావేశంలో గుర్తించారు. విభజనలకు లోబడి ఇకపై ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్వంతరి గ్రామీణ వైద్య సంఘం అధ్యక్షుడు రాజు, చైర్మన్లు నెహ్రూ నాయక్, అంజయ్య గౌడ్, కార్యనిర్వహణ అధ్యక్షుడు మహేష్, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు వెంకటేష్ రవికుమార్ యాదవ్, తిరుపతి యాదవ్, రఘుపతి నాయక్, రాంపుల్లయ్య, ఆచారి, రాజ్ కుమార్, పద్మనాభం, గణేష్, రంగనాథం, జనార్ధన్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని మియాపూర్ లో ఆమహానుభావుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా ఈ దేశానికి అణగారిన వర్గాలకు అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్యరత్న గ్రహీత భారత దేశ ఉప ప్రధానిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం ను మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబిసి జిల్లా అధ్యక్షులు రాచ మల్ల నాగేశ్వర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా జిల్లా జిల్లా అధ్యక్షుడు విజయేందర్ సింగ్ మియాపూర్ డివిజన్ బిజెపి




అధ్యక్షులు ఆకులలక్ష్మణ్, సీనియర్ నాయకులు పత్తి భాషాశివ,సీనియర్ నాయకులు ప్రభాకర్ నాయిని రక్త కుమార్,రవీందర్ నాయక్ డేవిడ్, కుమారస్వామి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది నిరుపేదలకు వరం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి.



మాడ్గుల ఏప్రిల్ 05 ( నిజం చెపుతాం):ముఖ్యమంత్రి సహాయనిధి నుండి గుడి తండాకు చెందిన రాములుకు 19500 రూపాయలుహఔిమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరు కాగా మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టుహౌ కిషన్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గుడి తండా తాజా మాజీ సర్పంచ్ స్వప్న సురేష్ నాయక్,మాజీ వార్డ్ నెంబర్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజు నాయక్ పాల్గొన్నారు.హౌ

# మాడ్గుల మండలంలో కాసుల వెంకటేష్ ఫ్లెక్సీతో బిజెపిలో గందరగోళం




మాడ్గుల ఏప్రిల్ 05 ( నిజం చెపుతాం):మాడ్గుల మండలంలో బిజెపికి అంతంత మాత్రమే ప్రజల ఆదరణ ఉండగా ఉన్న నాయకులు ఎవరికి వారు తామే గొప్ప వారమని ప్రవర్తిస్తుండడంతో మాడ్గుల మండలంలో బిజెపి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని సాక్షాత్ బిజెపి నాయకులు పేర్లు చెప్పడానికి ఇష్టం లేనివారు తీవ్రంగా విమర్శలు గుప్పించడం గమనార్హం. ఇటీవల మాడ్గుల మండలం లోని పలు గ్రామాలలో కొలుకులపల్లి గ్రామానికి చెందిన జిల్లా బిజెపి నాయకులు మాడ్గుల జడ్పీటిసిగా 10 సంవత్సరాల కిందట పోటీ చేసి నామ మాత్ర ఓట్లు తెచ్చుకున్న కాసుల వెంకటేష్ ఉగాది పండుగ, శ్రీరామనవమి శుభాకాంక్షల పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా అందులో కేవలం రాష్ట్ర జిల్లా నాయకులకు సంబంధించిన ఫోటోలు పెట్టి మాడ్గుల మండలానికి చెందిన బిజెపి నాయకులు జిల్లా స్థాయిలో ఉన్న వారి ఫోటోలు పెట్టకపోవడంతో పాటు మండల స్థాయిలో ఉన్న వారి ఫోటోలు పెట్టకపోవడం పై బిజెపి శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.కాసుల వెంకటేష్ తీరుపై ఏకంగా రాష్ట్ర బిజెపి నాయకులు కల్వకుర్తికి అండగా ఉన్న ఆచారి దృష్టికి మండల, జిల్లా బిజెపి బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు తీసుకువెళ్లి ఒంటెద్దు పోకడలపై వెళ్తున్న వెంకటేష్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్హఔచేస్తున్న తరుణంలో ఏమి చేయలేని నిస్సాయ స్థితిలో కొట్టుమిట్లాడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గతంలో జడ్పీటీసీగా నిలబడి 3000 ఓట్లు తెచ్చుకొని కాసుల వెంకటేష్ తనకు తానుగా ఏదో పెద్ద లీడర్ గా ప్రమోట్ చేసుకోవడానికి ఫ్లెక్సీలను పెట్టి మండల బిజెపి నాయకులను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నందున మండలంలో ఉన్న బిజెపి నాయకుల పరువును కాపాడేందుకు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ఆచారి చొరవ చూపి అందరూ ఒకే మార్గంలో నడిచేలా దిశానిర్దేశం చేయాలని లేకపోతే ఎవరి దారి వారు చూసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తుండడంతో మాడ్గుల మండలంలో బిజెపి పరిస్థితి కుడితిలో పడ్డ ఎలక చందాన తయారైందని పలువురు చర్చించుకోవడం గమనార్హం.హౌ

# దేశ వ్యాప్తంగా జై-బాపు, జై-భీమ్, జై సంవిధాన్.



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - దేశ వ్యాప్తంగా జై-బాపు, జై-భీమ్, జై సంవిధాన్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మియాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. శుక్ర వారం రోజున సాయంత్రం ఏఐసీసీ,తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం శుక్రవారం శేరిలింగంపల్లి / చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదీనగూడా కిన్నెర గ్రాండ్ హోటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రటరీ,కనెక్ట్ సెంటర్ ఇంచార్జ్ శ్రీ.దుర్గం భాస్కర్ ,ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్,చేవెళ్ల/శేరిలింగంపల్లి నియోజకవర్గ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్ , కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,శ్రీమతి.పూజిత గౌడ్ పాల్గొని నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సందేశని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించి,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత్ దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని,గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమనపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని,రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీస్కొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలరాస్తున్నదని అన్నారు..భారత్ దేశం మన ఉమ్మడి బాధ్యత భాత్ దేశం మన కుటుంబం,మన సమాజం,మన ఆశ ఆకాంక్ష,మనం అనే భావనే మన జాతీయతా,జాతీయ భావనతో దృఢమైన సమాజాన్ని నిర్మిద్దాం,రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిద్దాం అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను,మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. పార్టీ కార్యచరణ కార్యక్రమం లో యువత పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ జనరల్ సెక్రెటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ , సురేష్ యాదవ్ , కొండా అశోక్ గౌడ్, నవీన్ నేత, రాజు రెడ్డి, శ్రీకాంత్, సత్య రాజ్, నరేందర్ స్టాలిన్ నగర్ కి చెందిన ఎ. శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు ఆదర్శం..

### ఏరియా పంచ్ ఎంట్రీ అడిషనల్ జనరల్ మేనేజర్ వీరభద్రరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: చదువుతో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునని నిరూపించిన సింగరేణి మణుగూరు ఏరియా పంచ్ ఎంట్రీ అడిషనల్ జనరల్ మేనేజర్ వీరభద్రరావు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కొత్తగూడెం సుజాతనగర్ సీతంపేట చిరు పల్లెటూరు ప్రాంతంలో పుట్టి పెరిగి చదువుపై ఆసక్తి పెంచుకుంటూ కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతూ చిన్నతనం నుండి వ్యవసాయ పనులు నిర్వహిస్తూ విద్యపై అంచలంచల మక్కువతో ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేస్తున్న పాలు పెరుగు ఆకుకూరలు సైతం విక్రయించుకుంటూ పుస్తకాలను కొనుగోలు చేసుకుంటూ ముందుకు సాగిన అరుదైన ఉన్నత అధికారి వీరభద్ర రావు. తాను చదువుకున్న కరెంటు రోడ్లు లేని గడ్డు రోజుల్లో కేవలం కాలి నడకన రోజుకు 20 కిలోమీటర్ల పయనిస్తూ విద్యను అభ్యసించి మొదటి దాపలోనే ఏఐఎంఈ మైనింగ్ విభాగంలో రాంకును పొంది అండర్ మేనేజర్ గా సింగరేణిలో ఉద్యోగం పొంది అంకెలంచెలుగా అడిషనల్ జనరల్ మేనేజర్ గా ఎదగడం అనేది గొప్ప విజన్ గా భావించవచ్చు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సూక్తికి వీరభద్రరావు స్ఫూర్తిగా నిలుస్తారు. ఎక్కువ కాలం మణుగూరులోనే వివిధ హోదాలలో మైనింగ్ అధికారిగా పని చేయడం అరుదైన విషయం కాగా ఇటీవల బీసీ కమిషన్ లైజెనింగ్ అధికారిగా ఎన్నిక కావడం గొప్ప విశేషం సింగరేణిలో అనేక మన్నలు పొందుతూ అందరికీ ఆదర్శవంతుడిగా నిలిచాడు

# భయ విమోచన దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

### మాడ్గుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమిరెడ్డి జైపాల్ రెడ్డి..



మాడ్గుల ఏప్రిల్ 05 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఫూలే విగ్రహాల ఆవరణంలో మాడ్గుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి భయ విమోచన దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న తలకొండపల్లి మండల కేంద్రంలో జరిగే కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా మండల ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం ఏప్రిల్ 13న సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై రాత్రి 12 గంటల వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షులు శ్రీధర్ గోవింద్, రంగారెడ్డి జిల్లా స్వేరోస్ అధ్యక్షుడు శివకుమార్,బద్ది రాజు,అశ్వినుక్కుమార్,చందు,కిరణ్, కుమార్,మల్లేష్,తానేష్, పోరుషోత్తం,మల్లేష్,రాములు, రంగారెడ్డి జిల్లా స్వేరోస్ ఉపాధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



పినపాక నియోజకవర్గం నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి ఏప్రిల్ శనివారం.5స్వాతంత్ర సమరయోధుడుసంఘ సంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ ఇసంపల్లి కృష్ణ మాదిగ అన్నారు శనివారం అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మాట్లాడుతూఎంపీగాకేంద్ర మంత్రిగాదేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు మడిపల్లి రమేష్మిర్యాల వెంకటేశ్వర్లుసుంచు రామ్మూర్తి గద్దల వెంకటేశ్వర్లుమడిపల్లి రమణయ్య, కాళ్ళ వెంకటేశ్వర్లునల్లగట్ల ప్రశాంత్ మురికిపూడి

# సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న.. ఎస్సీ సెల్ నాయకులు




మాడ్గుల ఏప్రిల్ 05 (నిజం చెపుతాం):నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిరుసనగండ్ల గ్రామంలో వెలిసిన సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాండి పెంటయ్య,ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు వారు చెప్పారు.సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా మా పై ఉండాలని వారు వేడుకున్నారు.ప్రత్యేక పూజలో పాల్గొన్న వారు రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, అంబర్పేట మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యశశ్విన్ లు ఉన్నారు.

# 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరుల ఆగడాలను అరికట్టాలి.

### - - ఐటీడీఏ పీవో, కలెక్టర్ లు అక్రమ గిరిజనేతరుల భవనలకు ఎల్.టీ.ఆర్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: మణుగూరు ఏజన్సీ ప్రాంతంలో పినపాక నియోజకవర్గం పినపాక మండల కేంద్రంలో 1 ఆఫ్ 70 యాక్ట్ నీ ఉల్లంఘిస్తూ 1 ఆఫ్ 77 , పి.వో టీ చట్టాల ప్రకారంగా గిరిజనేతరులు ఉల్లంఘిస్తూ బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకొంటూ స్థానిక ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసీ ప్రజలపై తిరుగుబాటు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నారని, వీరిపై వెంటనే 5 వ షెడ్యూల్ ఏజన్సీ చట్టాల ప్రకారంగా ఏజన్సీ పరిపాలకులు ఐటీడీఏ పీవో ఎల్.టీ.ఆర్ లు నమోదు చేసి అక్రమంగా కట్టుకున్న గిరిజనేతరుల ఇళ్లను మరియు 1 ఆఫ్ 70 యాక్ట్ ఉల్లంఘించిన గిరిజనేతరులపై 6, 7 నోటీసులు జారీ చేసి ఆదివాసీ భూములను స్వాధీనం చేసుకొని అధివాసులకు పంచాలని ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ మధ్య కాలంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు గిరిజనేతరులకు సహకరిస్తూ చట్టాలు ఉల్లంఘన జరుగుతూ ఉన్న చూసి చూడనట్లుగా నిమ్మకు నీరెత్తినట్లుగా లంచాల మత్తులో మునిగిపోయి ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన ఐటీడీఏ పీవో దివ్య దేవరాజన్ గతంలో పనిచేసిన కలెక్టర్ లు ఏజన్సీ ప్రాంతంలో 1 ఆఫ్ 70 యాక్ట్ ప్రకారంగా కొనుగోళ్లు, అమ్మకాలు చెల్లవని చెప్పి ఇంటి పన్నులు కూడా ఏజెన్సీలో గిరిజనేతరులకు ఇవ్వకుండా చేసిన కానీ కొంతమంది అక్రమదారులు గిరిజనేతరులు ఆదివాసీ చట్టాలపై దాడిచేస్తూ అధికారులకు లంచాల రూపంలో ఆశ చూపుతూ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారనీ ఘాటుగా విమర్శించారు. పైఅక్రమాలపై త్వరలో హై కోర్ట్ లో ఫిల్ దాఖలు చేస్తామని గౌరవ అధికారులకు, మంత్రులకు పిర్యాదు చేసి ఉద్యమ కార్యచరణ చేపట్టుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దబ్బకట్ల సుమన్ ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్ ( ఏ ఎల్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు తాటి మధు ఎల్ఎల్బీ స్టూడెంట్ తుడుందెబ్బ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సంఘం రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం...





గండిపేట్, ఏప్రిల్ 5 (నిజం చెపుతాం): వసంత నవరాత్రులు బ్రహ్మోత్సవాల్లో భాగంగా లంగర్ హౌస్ సంఘం రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అంతా సిద్ధమైంది. ఆదివారం మధ్యాహ్నం సంఘం రామాలయం ముందున్న శ్రీరామ లీల మైదానంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు మఠాధిపతి శ్రీ రాహుల్ దాస్ బాబా తెలిపారు. ఇప్పటికే ఈ కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వారు పేర్కొన్నారు. పచ్చని చలవ పందిర్లతో పాటు స్టేజిని కూడా అలంకరించారు. కాగా శనివారం సాయంత్రం సీతమ్మవారు పెళ్లికూతురుగా, శ్రీరామచంద్రుడు పెండ్లి కుమారుడు గా ముస్తాబయ్యారు. ఆలయంలో బాబా ఆధ్వర్యంలో హల్దీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. శనివారం ఉదయం హోమం కార్యక్రమం తోపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని రాహుల్ దాస్ బాబా పిలుపునిచ్చారు. శనివారం రాత్రి స్వామివారిని లంగర్ హౌస్ పురవీధుల గుండా భాజా భజంత్రీల నడుమ భారీ ఊరేగింపును కూడా నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది.

# ఇసుక రాజ్యం... దళారుల రాజ్యం..!

- ఇసుక సొసైటీ ర్యాంపుల్లో రాజకీయాలు..!
- గిరిజన సొసైటీలలో ఇసుక చిచ్చు
- రచ్చకెక్కుతున్న సొసైటీ సభ్యుల విభేదాలు
- గిరిజన ఇసుక సొసైటీలపై బడా బాబుల కన్ను రేజింగ్ కాంట్రాక్టర్ల తీరుతోనే విభేదాలా..?
- అందినకాడికి దోచుకోవడమే లక్ష్యంగా యత్నాలు
- క్వారీల కోసం కాంట్రాక్టర్ల హెూరాహెూరీ..!
- అధికారుల దగ్గరకు పరుగులు పెడుతున్న గిరిజనులు
- మీరే తేల్చుకోవాలంటున్న అధికారులు...!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని గిరిజన సొసైటీ ఇసుక ర్యాంపుల్లో దళారుల రాజ్యం నమస్తుంది. గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించుకునేందుకు ఎవరికి వారు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు సొసైటీ కమిటీ సభ్యులల్లో కాంట్రాక్టర్ల జోక్కుల ఎక్కువగా ఉ ఒదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. సహజ వనరులకు ప్రసిద్ధిగాంచిన పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో గిరిజన ప్రజలకు ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం అనేక రకాలుగా పలు పథకాలను అమలు చేస్తుంది.**

దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని రూపొందించి గిరిజనులు స్వశక్తిగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గంలోని గోదావరి తీర ప్రాంతంలో ఇసుక ర్యాంపులను నిబంధనలతో అనుమతులు మంజూరు చేశారు. దీంతో గిరిజనుల పేరుతో ఉన్న సొసైటీ ర్యాంపులను హస్త గతం చేసుకునేందుకు కొందరు బినామీ కాంట్రాక్టర్లు తమ తమ ప్రయత్నాలను జోరుగా కొనసాగిస్తున్నాడు. ప్రధాన పట్టణాలకు చెందిన ఐదా బాబులు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, భద్రాచలం పక్క రాష్ట్రమైన ఆంధ్ర నుండి బినామీ గుత్తేదారులగా గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించుకునేందుకు ఎవరికి వారు పన్నాగాలు పన్నుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మణుగూరు మండలంలోని గిరిజన సొసైటీ ర్యాంపుల్లో సుక భోజ్యం.. దళారుల రాజ్యం నడుస్తుంది. గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించుకునేందుకు ఎవరికి వారు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు సొసైటీ కమిటీ సభ్యులల్లో కాంట్రాక్టర్ల జోక్యం ఎక్కువగా ఉందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. సహజ వనరులకు ప్రసిద్ధి గాంచిన పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో గిరిజన ప్రజలకు ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం అనేక రకాలుగా పలు పథకాలను అమలు చేస్తుంది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన కనుక పాలసీని రూపొందించి గిరిజనులు స్వశక్తిగా ఎదిగేందుకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గంలోని గోదావరి తీర ప్రాంతంలో ఇసుక ర్యాంపులను నిబంధనలతో అనుమతులు మంజూరు చేశారు. దీంతో గిరిజనుల పేరుతో ఉన్న సొసైటీ ర్యాంపులను వాస్త గతం చేసుకునేందుకు కొందరు చినామీ కాంట్రాక్టర్లు తమ తమ ప్రయత్నాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రధాన పట్టణాలకు చెందిన ఐదా బాబులు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, భద్రాచలం పక్క రాష్ట్రమైన ఆంధ్ర నుండి బి వినామీ గుత్తేదారంగా గిరిజన సొసైటీ ర్యాంపులను దక్కించు కునేందుకు ఎవరికి వారు పన్నాగాలు పన్నుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సొసైటీ ర్యాంపులు బినామీలకుఅక్షయపాత్ర:-నియోజకవర్గంలోని ఇసుక క్వారీలు దక్కిన కాంట్రాక్టర్లకు అక్షయపాత్ర దొరికినట్లే గతంలో కూడా పలు ర్యాంపుల్లో చక్రం తిప్పిన రేటింగ్ కాంట్రాక్టర్లు మరోసారి వలు ర్యాంపులను దక్కించుకునేందుకు గిరిజన సొసైటీ కమిటీ సభ్యులను మంచిగా వేసుకొని వారి ఆర్థిక అవసరాలను గుర్తించి నోట్ల కట్టలతో కట్టడి చేస్తూ. మీ గ్రామానికి రోడ్డు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అంతేకాకుండా మీ ఊరు గ్రామ దేవతల గుడికి మొదలు జాతర వరకు అన్ని మేమే చూసుకుంటామంటూ అమాయక గిరిజన సొసైటీ సభ్యులకు వల విసిరుతున్నారు. ఇసుక క్వారీ నిర్వహించబోయే మినామీ రేజింగ్ కాంట్రాక్టర్లతో పాటు కొందరు స్థానిక రాజకీయ నేతలు కూడా వక్రం తిప్పుతూ గ్రామస్తులను, సొసైటీ సభ్యులను ప్రసన్నం చేసుకొని గ్రామసభ ఆమోదం కోసం మెజారిటీ సభ్యులను తమ వైపు తిప్పుడునేందుకుముమ్మరంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.. గిరిజన సొసైటీ రాంపుల్లో ఇసుక చిచ్చు: గత ప్రభుత్వం హాయంలో మణుగూరు మండలంలోని విసరాయిగూడెం, సాయిబయిగూడెం, నమ్మకపేట, అన్నారం, అనంతారం, రామానుజవరం, విజయనగరం, పద్మగూడెం-1, 2, పినపాక మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి, వీలాపురం- 1,2 జానంపేట, భీమవరం ప్రాంతాల్లో వివిధ గిరిజన సొసైటీ పేర్లతో ప్రశాంతంగా నడిచిన సొసైటీ క్యాంపుల వ్యవహారాలు నేను ప్రజా ప్రభుత్వం రూపొందించిన నూతన ఇసుక పాలసీతో సొసైటీ సభ్యుల మధ్య విభేదాలు రోజురోజుకు తారాస్థాయిక్ చేరుతున్నాయి. అసరైన సొసైటీ మాదే.. కాదు మాదే.. అంటూ సొసైటీ సభ్యులు రచ్చకెక్కుతున్నారు. సదరు సొసైటీ సభ్యుల పై కన్నేసిన బినామీ కాంట్రాక్టర్లు తమకు కోట్ల రాబడి కోసం ఒక్కసారి అసుమతులు వస్తే చాలు అడ్డు అరుపు లేకుండా అందిన కాడికి దోచుకోవచ్చు అన్న చందంగా సొసైటీ సభ్యుల మధ్య ఇసుక చిచ్చు పెడుతున్నారు. క్వారీలను ఎలాగైనా దక్కించుకోవాలనే లక్ష్యంతో హైదరాబాద్ లోని సీఎంఓ., ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయంలో పెద్ద ఎత్తున పైరవీలను కొనసాగిస్తున్నారు. ఓవైపు అమాయక గిరిజన సొసైటీ సభ్యులను ఈ తతంగంలో పావులుగా వాడుకుంటూ. వారితోనే మరో సొసైటీ పై వరుస ప్రెస్ మీట్లతో పాలు, ఉన్నత స్థాయి అధికారులకు కూడా ఫిర్యాదులు చేయించి. రోడ్డున పడేస్తున్నారు. ఈ విధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు గిరిజన సొసైటీలపై పెత్తనం చేలాయింస్తున్నారంటే క్వారీలకు ఏస్థాయి పోటీ ఉందో ఊహించుకోవచ్చు.ఉమ్మడి జిల్లా మంత్రి అనుచరుల జోక్యం:- గత కొన్ని సంవత్సరాలుగా ఇసుక ర్యాంపుల వ్యవహారంలో కోట్లకు పడగలెత్తిన ఓ రేజింగ్ కాంట్రాక్టర్ తో పాటు అధికారపార్టీకి చెందిన ఓ మంత్రి బంధువు కూడా సొసైటీ ర్యాంపులు దక్కించుకునేందుకు అంగబలాలను ప్రయోగించడంతోపాటు స్థానిక సొసైటీ సభ్యులను తమ వైపు తిప్పుకోవడంలో సాము, దాన, దండోపాయాలను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది.. నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధికి అత్యంత సన్నిహితుడు అన్నట్లు ఓ చోటామోటా నాయకుడు కూడా ఏకంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధి అండతో పోటీ పడటం విశేషం. అంతేకాకుండా గత ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటును అకించిన ఓ మహిళ నేత, నిత్యం ప్రజల పక్షాన గొంతు వినిపించే బాసపక్ష నేత కూడా ఎక్కువ అనుక క్వారీలను దక్కించుకునేందుకు శతవిధాలుగా తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి కేటాయించిన ర్యాంపుల్లో బినామీ కాంట్రాక్టర్ల పాత్రకు అడ్డుకట్ట వేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలు, పలు రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.





## ముమ్మరంగా వేసవి వరి(దాల్వ) కోతలు ప్రారంభం





చర్ల ఏప్రిల్ 6 (నిజం చెపుతాం) మండలంలో ముమనంగా వేసవి వరి ధాల్వా కోతలు ప్రారంభమయ్యాయి. తాలి పేరు ప్రాజెక్టు కుడి కాలవ ద్వారా. విద్యుత్ మోటార్ల కింద వేసవి దాల్వా సుమారు ఐదువేల 2500 ఎకరాలు రైతులు వరి సాగు చేశారు గత రెండు రోజుల క్రితం వాతావరణ చల్లబడి అక్కడక్కడ గాలులతోకూడిన చిరుజల్లులు పడ్డాయి శనివారము నుండి ఎండలు కాయడంతో మండలంలో పలుచోట్ల వరి కోతలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలంగా సహకరించడంతో ఒక ఎకరాకు సుమారు 35 నుండి 40 బస్తాలు దిగుబడి రావడంతో రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు 75 కేజీల బస్తాకు రూ 1200 నుంచి 1300 రూపాయలకు పచ్చిధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దళారుల చేతుల్లో పడకుండా గిట్టుబాటు ధర తో ప్రభుత్వం కొనుగోలు చేయాలని. త్వరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల రైతులు కోరుతున్నారు

## విద్యుత్ శాఖ -భద్రాచలం డివిజన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని

**- ప్రారంభించినఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

భద్రాచలం ఏప్రిల్ 5( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో కరెంట్ ఆఫీస్ ఎదురుగావిద్యుత్ శాఖ,భద్రాచలం డివిజన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులుప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, చేతుల మీదుగా రిబ్బన్ కట్.చేసిప్రారంభించారు.వేసవికాలంలోచలివేంద్ర కేంద్రాల వల్ల చుట్టుపక్కల ప్రాంతాల సామాన్య ప్రజలకు నీటి దాహం తీర్చడం చాలా మంచి కార్యక్రమాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,




యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకొల్లు



హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం.. తల్లాడ ఏప్రిల్ 4 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆఫీసు నందు బాబు జగ్జీవన్ రావు 118 జయంతి జరుపుకున్నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కల్లూరు మండలం ఉపాధ్యక్షులు జ్యోతి యొక్క మహనీయుడి జయంతులు పాల్గొనడం జరిగినది అదేవిధంగా బాబు జగ్జీవన్ రావ్ దళిత కుటుంబంలో జన్మించినాడు తండ్రి తండ్రి శోభీరావు తల్లి వసంతాదేవి వాళ్ళ కుమారుడు బాబు జగ్జీవన్ రావ్ దళితుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశాడు బీహార్ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా గెలుపొందినారు 50 సంవత్సరాలు సుదీర్ఘంగా రాజకీయాల్లో ఓటమిలాకుండా గెలుపొందిన వ్యక్తి జగ్జీవన్ రావు ఎన్నో ఉద్యమాలు చేసినారు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉప ప్రధానిగా ఎన్నో శాఖలను ఎన్నో పదవులు చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావు అలాంటి మహనీయులు జన్మదిన వేడుకలు జరుపుకొనుటకు మేము ఎంతో సంతోషిస్తున్నాము ఇలాంటి జన్మదిన వేడుకలు మరి ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాం

## 'అన్నదాత - సుఖీభవ'

**- రైతు సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో**
**- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

భద్రాచలం ఏప్రిల్ 5 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కూనవరం రోడ్లో శ్రీ సీతారాముల కళ్యాణం మహెూత్సవానికి విచ్చేస్తున్న భక్తులకుయడ్లబండ్ల రైతు సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,అన్నదాత సుఖీభవ" అనే ఎంతో దూరం నుంచి 'శ్రీ సీతారామచంద్ర స్వామివారికళ్యాణంమహెూత్సవానికి విచ్చేసిన భక్తులకు రైతు సోదరులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు రైతు సోదరులందరినీ పేరుపేరునా అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజా




ప్రతినిధులు, అభిమానులు, రైతు సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

- మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు : భారత దేశ తొలి ఉప ప్రధానిగా, కుల రహిత సమాజం కోసంకృషి చేసి అణగారిన వర్గాల గొంతుకగా బాబు జగ్జీవన్ రామ్ నిలిచారని,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అన్నారుశనివారం జగ్జీవన్ రామ్ జయం తి సందర్భంగా పట్టణంలోని బాపూజీ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమన్నారు. మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించి దేశానికే ఉప ప్రధానిగా పనిచేసిన ఘనత ఆయనదేనన్నారు. కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలవడం జరిగిందన్నారు.ఆయన రైతుల కోసం, కార్మికుల కోసమైతేనేమి ఎన్నో



సంస్కరణలు తీసుకువచ్చారని, సంస్కరణలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రతి ఒక్కరూ సాయి శక్తుల కృషి చేయాలన్నారు.

## దళిత మహిళపై తప్పుడు కథనాలకు మూల్యం చెల్లించక తప్పదు దాసరి శేఖర్

భద్రాచలం ఏప్రిల్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంఅంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు జిల్లా కమిటీ సమావేశంలో మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ దళిత మహిళ పట్ల అభ్యంతరంగా మాట్లాడుతూ తనని అవమానిస్తున్న తీరును మాల మహానాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచలో సాంఘిక సంక్షేమ గురుకుల కు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న దళిత మహిళగా ఉ ండటంవల్ల ఏడిస్తున్న తీరును అందుకు నిదర్శనమని అన్నారు తాను చెయ్యని తప్పుకు శిక్ష అనుభవించేలా బలి పశువులు చేస్తున్నారని 20 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా సేవలు అందించడం జరిగిందని కొంతమంది విలేకరుల పేరు చెప్పి సందాలకి దందాలకి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని దళిత మహిళ ఉద్యోగస్తులపై తప్పుడు ఆరోపణ చేసే వారి



తక్షణమే అధికారులు ఎట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని లేనిపక్షములు జిల్లా వ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య సినీగిరి సిటీ బాబు రమేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మొల్ల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ రావు**
**- వాటర్ దాత: దండ నరసింహారావు**
**- అభినందించిన గాండ్ల సురేష్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం:**



శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మణుగూరు సురక్ష బస్టాండు ప్రాంగణం నందు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పినపాక నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ రావు మాట్లాడుతూ చలివేంద్ర కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేయడం జరిగింది బస్టాండ్ ప్రాంగణంలో ఎంతోమంది ప్రయాణికులు దూర ప్రాంతంలో ఉంచాలి విచ్చేసి వేసవిలో ఇబ్బంది పడుతున్న సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా శుభపరిణామాన్ని దూర ప్రాంతంలో నుంచి విచ్చేసినటువంటి ప్రయాణికులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని వేసవిలో చల్లని మంచినీళ్లు అందించడం ఈ శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఈ చలివేంద్రానికి సిరి మినరల్ వాటర్ ప్లాంట్ అధినేత దండ నరసింహారావు ఈ చలివేంద్రానికి వేసవియందు మినరల్ వాటరు అందిస్తానని తెలియజేయడం జరిగినది వారికి ఈ శుభ సందర్భంలో ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు గాండ్ల సురేష్ మాట్లాడుతూ చలివేంద్ర ఏర్పాట అనేది ఎంతో శుభ పరిణామం సురక్ష బస్టాండ్ నందు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమే చాలా గొప్ప విషయం బస్టాండు సుధీర ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రయాణికులు ఎంతోమంది ఉంటారు అటువంటి వారి కోసం ఈ చదివేంద్రము ఏర్పాటు చేసిన శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల బాలకృష్ణ మరియు హుమన్ రైట్స్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శిరీష దిశా మణుగూరు మండల అధ్యక్షురాలు అనిత తరంగణి రాజ కుమారీ సంస్థ ఉపాధ్యక్షులు రాలు మంగ భారతి వేల్పుల వెంకటేశ్వర్లు నరేంద్ర సాంబయ్య ముఖేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన ఎమ్మెల్యేలు



పినపాక నియోజకవర్గం నిజం చెపుతాం ప్రతినిధి ఏప్రిల్ శనివారం.5ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు శ్రీరామ ఏర్పాట్లు పరిశీలిస్తున్న సందర్భంగా వారు ప్రత్యేకంగా దగ్గరుండి కార్యక్రమాల్ని చూస్తున్నారు ఏర్పాట్లని పరిశీలిస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు న్యూస్ శ్రీరామనవమి సందర్భంగా భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆదివారం ఘనంగా జరగనుంది ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారుఅనంతరం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ట్రైబల్ మ్యూజియంను

# చలో జోడెన్ ఘాట్ తరలి పోదాం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ పిలుపు



చందు ఏప్రిల్ 5 ( నిజం న్యూస్)ఇల్లందు మండలంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడిన ఈసం నరసింహారావు రాష్ట్ర కోకన్వీనర్ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 12,13,14 తేదీలలో కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమిలో నిర్వహించడం జరుగుతుంది ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రము లోని అన్నీ జిల్లాల మండల కమిటీ డివిజన్ కమిటీ జిల్లా కమిటీ మరియు అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయాలనీ మనుగడ ను కోల్పోతున్న ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు చట్టాలను జి ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని రాష్ట్రము లో ఆదివాసీల భవిష్యత్ తీవ్ర నిరాశ కు గురైందని ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆదివాసీల భూములు పరాయి కర్ణకు గురైనయని ఆదివాసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని ఆదివాసీల పై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మహా సభల కరపత్రలను ఇల్లందు మండలంలోని రొంపేడు గ్రామపంచాయతీ సీతానగరం గ్రామము మామిడిగూడెం గ్రామపంచాయతీ తీగలంచ గ్రామము కుల పెద్దలు యువకుల సమక్షంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఘన నివాళులు







**- మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు**
**- ఎంపీడీవో శ్రీనివాసరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు : భారత దేశ తొలి ఉప ప్రధానిగా, కుల రహిత సమాజం కోసంకృషి చేసి మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు అన్నారు.శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మరియు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమన్నారు. మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించి దేశానికే ఉప ప్రధానిగా పనిచేసిన ఘనత ఆయనదేనన్నారు. కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలవడం జరిగిందన్నారు.ఆయన రైతుల కోసం, కార్మికుల కోసమైతేనేమి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, సంస్కరణలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రతి ఒక్కరూ సాయి శక్తుల కృషి చేయాలన్నారు.

# భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**- చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన**
**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలన కోసం**
**- జీవితాన్ని దారపోసిన పోరాట యోధుడు బాబూ జగ్జీవన్ రామ్‌లి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ ని కొనియాడారు. అంటరానితనాన్ని, కుల వివక్షకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారాని గుర్తు చేశారు. స్వతంత్ర సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే మహానుభావుడు, దార్శినికుడు బాబూ జగ్జీవన్ రామ్ ని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ యే..





**- పదవిని పొందేటప్పుడు ఉండే ఆరాటం పనిచేసేటప్పుడు కూడా ఉండాలి,**
**- డివిజన్ అధ్యక్షుడు ఆపైన నాయకులు 24 గంటలు - అందుబాటులో ఉండాలి, అలా ఉండలేని వారు రాజీనామా చేయండి**
**- రాజి పడే ప్రసక్తే లేదు**
**మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:జిల్లా అధ్యక్షుల కోసం విపరీతమైన పోటీ ఉంది.. అంటే భవిష్యత్తుల పార్టీ మరింత బలంగా ఉంటుంది అనటానికి ఇది సంకేతం.పార్టీ అధ్యక్షులు అందరూ గొప్పగా పనిచేయాలని కోరుతున్నాను.మచ్చ తేకుండా పనిచేయాలని కోరుతున్న.ప్రతిఒక్కరినీ కలుపుకొని పోవాలని విజ్ఞప్తి చేస్తున్న. బీజేపీ సిద్ధాంత ప్రాతిపదికన పనిచేసే పార్టీ. అనేక మంది పార్టీ మేలు కోరేవారు, మద్దతు తెలిపే సంఘాలు ఉంటాయి. మన పార్టీకి కనిపించని మద్దతు కూడా చాలా ఎక్కువ ఉంటుంది.ఎవరు పోటీచేసినా వ్యక్తులతో సంబంధం లేకుండా మన గెలుపుకోసం వారు ప్రయత్నం చేస్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలో 35 శాతం, మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో ఈ జిల్లాలో 52 శాతం ఓట్లు, యల్ బి నగర్ నియోజకవర్గంలో 65 శాతం ఓట్లు బీజేపీకి వేశారు. మన పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వం నుండి మనదగ్గర ఏం పనులు చేయిస్తున్నారు, ఎన్ని డబ్బులు తీసుకొని వస్తున్నారు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళే కర్తవ్యం మీ అందరిమీద ఉంది. అలా చేస్తేనే మనం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవగలం. అతివేగంగా నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్న నియోజకవర్గం మల్కాజ్గిరిరాజకీయ పార్టీలకు అంతిమ గీటురాయి గెలుపు ఓటములేవక్ఫ్ బిల్లు అనేక సమస్యలకు పరిష్కారం అందిస్తుంది. అనేక మంది 30-40 ఏళ్లుగా భూసమస్యలపై పడుతున్న బాధలకు పరిష్కారం ఇవ్వనుంది.కెసిఆర్ ప్రభుత్వం పతనం కావడానికి పదేళ్లు పడితే..రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం కావడానికి పది నెలలే పట్టింది.ఈ పది నెలలుగా అనేక సమస్యలపై కొట్లాడుతున్నాం. హైడ్రా మీద మూడు నెలల పాటు కొట్లాడినం. పొద్దున లేచి చెరువుల దగ్గరికి పోయి వారికి భరోసాగా నిలిచినం. గుడికి కూడా నోటీస్ అంటించిపోయిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.మూసీ ప్రక్షాళన మీద కొట్లాడినది కూడా మనమే.14 దేవాలయం మీద దాడి జరిగితే.. అందులో మన దగ్గర ఉన్న ముత్యాలమ్మ గుడి కూడా ఉంది. ఆ దాడికి వ్యతిరేకంగా కోట్లాడింది కూడా మనమే. హెచ్ సి యు భూముల కోసం పార్టీ అంతా కదిలింది. తాత జాగీరు విర్రవీగిన ప్రభుత్వానికి దిమ్మ తిరిగే తీర్పు కోర్టు ఇచ్చింది. ఈ రాష్ట్రంలో రేపు రాబోయే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమేనని చర్చ జరుగుతుంది. దానిని అందిపుచ్చుకోవడానికి మనం సిద్ధంగా ఉండాలి. పదవిని పొందేటప్పుడు ఉండే ఆరాటం పనిచేసేటప్పుడు కూడా ఉండాలి. రాజీ పడే ప్రసక్తే లేదు.. డివిజన్ అధ్యక్షుడు ఆపైన 24 గంటలు అందుబాటులో ఉండాలి. అలాలేనివారు రాజీనామా చేయండి అన్నారు,

# వెంకటేశ్వర నగర్ మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు పూర్తి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 5 (నిజం చెపుతాం) ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లోని మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు పూర్తికావడంతో ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంకాల సమయంలో ఆహ్లాదంగా వినోదం కోసం కుటుంబ సభ్యులందరూ కలిసి జిహెచ్ఎంసి పార్కులను ఎక్కువగా సందర్శిస్తూ మనోవుల్లాసాన్ని పొందుతారని, ఈ యొక్క పార్కుల అభివృద్ధి డివిజన్ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు. కార్యక్రమం అనంతరం వెంకటేశ్వర నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి, వీరభద్రరావు, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.